స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 269 • * హైద్రాబాద్ గురువారం 18-10-62 * • 4 పేజీలు 7 నయాపైసలు

ఇ. ఎం. ఇ. జవాన్ల శ్రమదానం

హైద్రాబాద్, అక్టోబర్ 17

ఈమధ్య 19వ వార్షికోత్సవము జరుపుకొన్న ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్ల దళంవారు ప్రధానముగా జవాన్లు, వారి కుటుంబాల కొరకు ఇక్కడ ఒక వినోదరంగ థియేటరు నిర్మించడముతో వారి చిరకాల వాంఛ నెరవేరింది. ఇ. ఎం. ఇ. కేంద్రము సరిత్రలో ఇది ఒక చెప్పుకోదగిన విశేషం. యీ థియేటరు వైశాల్యం 18,200 చదరపు అడుగులు. ఇందులో రెండువేలమంది పడతారు. నిర్మాణపు సామగ్రులకు అయిన కనీసపు ఖర్చు తప్ప మరే ఖర్చు లేకుండా దీని నిర్మాణం జరిగింది. జవాన్లు తమ తీరిక వేళలలో శ్రమదానం చేశారు.

వేలం అమ్మకం

గౌలిగూడచమన్ సిమెంట్‌రోడ్‌పైన నెం: 15-2-87 మంది 91 వరకు 2 8 చ. గ. స్థలంలో రెండంతస్తుల బిల్డింగ్‌తోనూ లోపలి వైపు 4 షాపులు గల ఇల్లు నెల కిరాయి రు: 109-00 వచ్చుదానిని 21-10-1938 ఆదివారం ఉ: 10-0 గం: తుదివేలంలో అమ్మబడును.

కమర్ & కంపెనీ, ఆక్షనీర్స్

హరిబౌలి: 28-2-540.

గృహనిర్మాణ సమస్యల పరిష్కారానికి శాస్త్రీయ దృక్పథం

కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ సుశీలా నయ్యార్ ఈమధ్య రోమల్ గూడాలోని బోవస్తి జీవన్తి స్వారక ఆయుర్వేద ప్రయోగశాలను పరిశీలించిన దృశ్యం. దీనిని లక్ష్మణ్ శాబుగారు వైద్య నిర్వహిస్తున్నారు.

ఆవశ్యకమని గృహవసతికల్పన మంత్రులకు ప్రధాని నెహ్రూ సలహా

న్యూఢిల్లీ, అక్టో 17

దేశంలో గృహనిర్మాణ సమస్యలను పరిష్కరించేందుకు అధికధనం కావాలని గగ్గోలు పెట్టక కొంత శాస్త్రీయదృక్పథంతో వున్న డబ్బును సక్రమంగా వినియోగించుటకు యత్నించాలని ప్రధాని శ్రీ నెహ్రూ రాష్ట్ర గృహ వసతి కల్పన మంత్రులను కోరారు.

నేడిచట విజ్ఞానభవనంలో రాష్ట్ర గృహనిర్మాణశాఖమంత్రుల 7వసమావేశాన్ని శ్రీ నెహ్రూ ప్రారంభిస్తూ గృహనిర్మాణాలకేగాక యితరత్రా గూడ డబ్బు ముఖ్యంగా అవసరముందని, అన్నిటికన్నా ముఖ్యంగా రక్షణశాఖకు అవసరమని, రక్షణ శాఖపై అధికంగా ఖర్చుచేయాల్సిన అవసరమెంతైనా యుందనిచెప్పారు.

రాష్ట్రగృహనిర్మాణశాఖమంత్రులు కేంద్రానికి డబ్బు కావాలని లేఖలు వ్రాయుటకుబదులు యితరత్రా యేర్పాటులై యోచించాలని కేంద్రానికి ప్రాప్తి ప్రయోజనం కూర్చుమనని శ్రీ నెహ్రూ తెలిపారు.

అంతకుముందు కేంద్రగనులు, గృహనిర్మాణం, సరఫరాశాఖల మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా మాట్లాడుచు పబ్లిక్, ప్రయివేటు రంగాలు రెండూ గృహనిర్మాణానికి అధికంగా పెట్టుబడి పెట్టాలనిరి కోరారు.

కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖ పెట్టిన వివిధ గృహనిర్మాణ పథకాలకు మూడవ ప్రణాళికాంతానికి రూ. 140కోట్లు అదనంగా తవసరమని అంచనా వేయబడినట్లు శ్రీ ఖన్నా చెప్పిరి.

దేశంలో గృహపరిస్థితి బాబాటికి దిగజారుతోగాక, సమస్య పరిష్కారానికి జాతీయ కృషిగూడా సన్నగిల్లుచున్నదని శ్రీ ఖన్నా సమావేశంలో తెలిపెడు.

ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల క్రింద గృహనిర్మాణ పథకాలకు యివ్వబడిన ప్రాముఖ్యతకన్నా అధిక ప్రాముఖ్యత కావాలని కోరుట సముచితం కాదని, అందువల్ల ప్రయోజనంగూడా యుండదని, అయినా కాలం గడచికొద్దీ ఈ సమస్యను వెనుకకు నెట్టుటమాత్రం తగదని శ్రీ ఖన్నా అన్నారు.

శ్రీ నెహ్రూ తమ ఉపన్యాసంలో మురికివాడల నిర్మూలన పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. నగరాల్లోని మురికివాడల వాసులు చాలాహీనస్థితిలోయుండుటపట్ల నెహ్రూ విచారం వెలిబుచ్చారు.

కాలం యెంతమారినా పి. డబ్ల్యు. డి. శాఖమాత్రం పాతపద్ధతులను విడవాడుటలేదని శ్రీ నెహ్రూ విమర్శించారు.

ఆయుర్వేద విద్యార్థుల నిరశనదీక్షకు భంగం

హైద్రాబాదు, అక్టో 17

నిరశనదీక్షలో ఉన్న శుద్ధ ఆయుర్వేదకోర్సు విద్యార్థులు మోహన్ రాజు మరో నల్గురిని నేడు పోలీసులు ఉస్మానియా ఆస్పత్రికి తీసుకొనివెళ్ళి బలవంతముగా ఆహారాన్ని తినిపించారు.

మోహన్ రాజు గత పదహారు రోజులనుండి నిరశనదీక్షలో ఉన్నారు. మిగతా నల్గురు ఉపవాస దీక్షమధ్యన పడిరోజులైంది. శుద్ధ ఆయుర్వేద కోర్సును ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయడమో లేక జి. పి. ఐ. ఎమ్. తో కలుపడమో చేయాలని స్థానిక ఆయుర్వేద కళాశాల విద్యార్థులు కోరుతున్నారు. రాష్ట్రప్రభుత్వం ఈ విద్యార్థుల డిమాండ్ల అంగీకరించక కొన్ని కొత్త కోర్సులు కలుగజేస్తామన్నది. నేటి మధ్యాహ్నం 2 గంటలకు డిప్యూటీ పోలీస్ కమిషనర్ కొందరు పోలీసులతో వెళ్ళి నిరశనదీక్షలోఉన్న విద్యార్థుల అంబులెన్స్ కార్లలో ఎక్కించి ఆస్పత్రికి తీసుకోవెళ్ళారు. విద్యార్థిని కుమారి వాగమణి శేడి కానిస్టేబుల్ అంబులెన్స్‌లోనికి పట్టుకొని వెళ్ళింది.

నేడు రామచంద్రరావు అను మరో విద్యార్థి అమరణ నిరశనదీక్షను ప్రారంభించాడు. విద్యార్థిని కుమారి పరోజని 24 గంటల పాటుతూతి నిరశనదీక్షను మానింది. శుద్ధ ఆయుర్వేద విద్యార్థుల కమిటి కన్వీనర్ బాబూరావు తమ ఉద్యమం తుదివరకు కొనసాగగలదని నేడు తెలిపెడు.

ఢిల్లీకి రుమేనియా అధ్యక్షుని రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 17

రుమేనియా అధ్యక్షులు ఘెర్గె ఘెర్గెడెజ్‌కు ఇక్కడ ఘనస్వాగతం ఇవ్వబడింది. వీరికి విమానాశ్రయంలో ప్రసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ ఉపాధ్యక్షులు జాకీర్ హుసేన్ ప్రధాని నెహ్రూ కేంద్ర మంత్రి మండలి సభ్యులు స్వాగతం చెప్పారు.

ఉస్మానియా సిండికేటు ఉపయెన్నిక

హైద్రాబాద్, అక్టోబర్ 17

ఉస్మానియా విశ్వవిద్యాలయం సిండికేటులో ఏర్పడిన రెండు ఖాళీలకు జరిగే ఉపఎన్నిక సందర్భంగా వచ్చివడిగిన నామినేషన్లు సక్రమంగా వున్నట్లు ప్రకటించబడింది. ఈ రెండు ఖాళీలకు విశ్వవిద్యాలయం సెనేటు సభ్యులలోనుంచి ఇద్దర్ని ఎన్నుకోవలసి వున్నది:-

1. శ్రీ డి. వి. రామానుజరావు, 2. శ్రీ కె. వి. నారాయణరెడ్డి, 3. శ్రీ మొహమ్మద్ యూనుస్ పటేల్.

లామా విద్యార్థులకు 25 స్కాలరు షిప్పులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 17

వారణాసిలోని సంస్కృత విశ్వవిద్యాలయంలోనూ, సలంద్‌లోని నవనలంద మహావిహారలోనూ, గాంగ్‌టక్‌లోని నామ్‌గిల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టిబెటాలజీలోనూ అండర్ గ్రాడ్యుయేటు విద్య వత్తిస్తున్న లామా విద్యార్థులకు 25 స్కాలరు షిప్పులను యివ్వడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. స్కాలరు షిప్పు విలువ నెలకు 60 రూపాయలనుంచి 100 రూపాయలకు పెంచబడింది.

రెండవ పేజ్ బోర్డు నిర్మాణం

వెంటనే జరుగాలని అభ్యర్థన

హైదరాబాదు, అక్టో 17

మూడురోజుల పాటు ఇక్కడ సమావేశమైన భారత పత్రికారక్షణ కమిటీ ఫెడరేషన్, ఫెడరల్ ఎగ్జిక్యూటివ్ పార్లమెంటులోనూ ఇతరత్రాను రెండవ పేజ్ బోర్డు నిర్మాణానికి ప్రభుత్వ అధికారులు హామీ ఇచ్చినా అట్టిబోర్డును ఇంకా ఏర్పరచవందుకు ఆందోళన తెలుపుతూ చట్టంలో నిర్దేశింపబడిన ప్రకారం 1962లో ఈ పేజ్ బోర్డును ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఫెడరల్ ఎగ్జిక్యూటివ్ చేసిన తీర్మానంలో పత్రికల పర్యుక్యులేషన్ మరియు ప్రకటనల ఆదాయం పెరిగిందని ఈ పరిశ్రమ స్థితిగతుల దృష్ట్యా జర్నలిస్టుల ప్రస్తుత వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని కావున వెంటనే రెండవ పేజ్ బోర్డు నియామకానికి ప్రభుత్వం చర్యలతీసుకోవాలని అభ్యర్థించబడింది.

ఎస్. జి. టి. లకు వైద్య సౌకర్యాలు

హైద్రాబాద్, అక్టోబర్ 17

వాన్‌గార్డ్ ఉద్యోగి పైవూర్తిగా ఆధారపడి తల్లిదండ్రులకు ఉచిత వైద్య సౌకర్యాల సమకూర్చ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనిర్ణయించింది. ఇప్పటివరకు ఉచిత వైద్య సౌకర్యాలు వాన్‌గార్డ్ ఉద్యోగులకు మాత్రమే ఉన్నాయి.

కాస్త్రోవ్ పదవి ఉపగ్రహం

మాస్కో, అక్టోబర్ 17

కాస్త్రోవ్ పదిలను ఉపగ్రహాన్ని నేడు సోవియట్ యూనియన్ రోదసిలోనికి పంపింది.

ఆరోగ్య పథకాల నిధులు

జిల్లా పరిషత్తులు సమితులలో పదవులు

హైద్రాబాద్, అక్టో 17

జిల్లా పరిషత్తులు సమితులలో శాసనసభ్యులు ఎం. పి. లు సభ్యత్వాల్ని మాత్రమే కల్గి ఉండాలని వీరి వైస్ చైర్‌మెన్‌లు లేక అధ్యక్షులుగా ఉండరాదన్న అభిప్రాయం బలపడుతున్నదని ఒకవేళ వీరు సమితుల పరిషత్తులలో పదవులను కాంక్షిస్తే పక్షంలో తమ శాసనసభ సభ్యత్వాల వదలుకొనవలసి రాగలదన్న మాట నను రాష్ట్ర ప్లానింగ్ మంత్రి డా॥ రెడ్డి తేలారు; అలే ప్రభుత్వం ఈ విషయమై ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని తెలిపారు వీరు. రాష్ట్ర ప్రభుత్వం ఏ తేదీనుండి తుదినిర్ణయాన్ని అమలు జరుపాలో ఆలోచిస్తున్నది. మంత్రిమండలి పైప్రతిపాదనకు తన అంగీకారాన్ని తెలిపింది.

ఇప్పుడు జిల్లాపరిషత్తులు సమితుల అధ్యక్షతన ఇద్దరు ఎం. పి. లలో పదేసి పదవులు శాసనసభ్యులు నిర్వహిస్తున్నారు.

గుల్హాతి కమిషన్ రిపోర్టు

హైద్రాబాద్, అక్టోబర్ 17

శ్రీ వాలిశాల గోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఏ. ఒక పత్రికా ప్రకటనలో కృష్ణా గోదావరి పరీవాహక వివాదంపై గుల్హాతి కమిషన్ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రచురించాలని కోరారు.

ఇతర పథకాలకు మార్చబడకుండా రాష్ట్రాలు ప్రతిఘటించాలని డా॥ సుశీలానయ్యార్

మహాబలేశ్వర్, అక్టో 17

ఆరోగ్య పథకాలకు కేటాయించిన నిధులను ఇతర రంగాలకు మార్చకుండా ప్రతిఘటించాలని కేంద్ర ఆరోగ్యమంత్రిణి డా॥ సుశీలానయ్యార్ నేడిచట కేంద్ర ఆరోగ్య పంచు పదవ సమావేశాన్ని ఆరంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

ఆరోగ్య పథకాలకు కేటాయించిన మొత్తాలు యేమంత గొప్పవి కావందున వాటి నిధులను ఇతర పథకాలకు మార్చుట దురదృష్టకరమేనని ఆమె అభిప్రాయపడింది.

కేంద్రంతోంద బహుకొద్ది పథకాల నుంచి మద్దేశముతో మూడవ ప్రణాళికలో మేము కొన్ని ఆర్థిక పురోభివృద్ధి అవలంబ ఆమె ప్రస్తావించి కామదర్శించిన అన్ని రాష్ట్రాలలో ఆరోగ్యపథకాల కేటాయింపులను యితర పథకాలకు మార్చుటవల్ల లాభకరమైన యిబ్బంది అధికమయినట్లు తెలిపిందని చెప్పింది.

అంటువ్యాధుల నిరోధం, వ్యాధి నిర్మూలన పథకాలు కేంద్ర పథకాలుగా పరిగణింపబడుటకు అన్ని రాష్ట్రాలు సుముఖముగా యుండే విషయాన్నిపునఃపరిశీలించుమని ప్రణాళికా సంఘాన్ని కోరుటకు సిద్ధమేనని ఆమె చెల్లడించింది.

భవన నిర్మాణాల ఖర్చు అధికమగుచున్నందున వైద్యశాలలనిర్మాణ విషయాలను పరిశీలించాల్సిందిగా డా॥ నయ్యార్ ఆరోగ్య సంఘాన్ని కోరింది.

ప్రణాళిక అర్థాటులందు ప్రతి సంవత్సరం లోటు యేర్పడుచున్నందున అలా జరుగకుండా నిరోధించుటకు వత్సరారంభమున ఒక కార్యక్రమాన్ని తయారు చేసుకోవాలని ఆమె సూచించింది

పెక్కు ప్రణాళికలను రచిస్తూ పోవుటకంటే రచించిన ప్రణాళికల్లో కాల సాధన ముఖ్యమని డా॥నయ్యార్ తెలిపింది. ఇంతవరకు ఆరోగ్య సమస్యలు సాంఘిక సంక్షేమ కార్యక్రమంలోని భాగాలుగా పరిగణింపబడేవి కావు. కాని మనము సామ్యవాద సమాజ నిర్మాణానికి నడుంకట్టాం గనుక అలా పరిగణించి ఆరోగ్య పథకాల పట్ల అధికశ్రద్ధ వహించాలని డా॥ నయ్యార్ కోరింది.

(చివరి పేజీ చూడుడు)

కేంద్ర రెవిన్యూ వసూళ్లు

ఆగస్టు మాసంలో రు. 891.15 కోట్లు

న్యూఢిల్లీ, అక్టో 17

కేంద్ర ప్రభుత్వం పన్నులు విధించి వసూళ్ళుజరిపే పద్దుల మూలముగా. 1962-64వ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆయిదునెలలలో రు.891.15 కోట్ల వరకు రెవిన్యూ వసూలైంది. ఇందులో 1962 ఆగస్టు మాసంలో రు. 85.62 కోట్లు వసూలైంది. ఇదే విధంగా గతసంవత్సరం- 1961-62వ సంవత్సరం మొదటి 5 నెలలలో మొత్తం రు.889.89 కోట్లు రెవిన్యూ వసూలుకాగా అందులో 1961 ఆగస్టు నెలలో రు. 68.41కోట్లు మాత్రమే వసూలైంది.

నేపా ప్రాంతంలో కాల్పులు

న్యూఢిల్లీ, అక్టో 17

నేపా ప్రాంతంలో ధాగ్లా బిడ్డికి దక్షిణంగాగల ఒక భారత చౌకీపై గతరాత్రి చైనీయులు కాల్పులు జరిపారని విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి నేడు తెలిపారు. ఈ ప్రదేశంలో ఒక భారతస్థావరంపై చైనీయులు ఒక దేశి బాంబును విసిరివేశారు. భారత వైపునుంచి ఎట్టిచర్యలు జరుగలేదు.

నేపాలోని లాంగ్లూ ప్రాంతం చైనీయుల ఆక్రమణలో ఉన్నదని కొన్ని పత్రికలలో ప్రచురించ బడటాన్ని ఈ ప్రతినిధి ప్రస్తావిస్తూ తమకు అట్టి వర్తమానం ఏదీ అందలేదన్నాడు.

నేపా ప్రాంతంలోని గ్రామాలలో ప్రజలు ధైర్యంగా ఉన్నారని ప్రభుత్వానికి పూర్తి సహకార మిస్తున్నారన్నాడు.

ఇండియాకు చైనా హెచ్చరిక

పెకింగ్, అక్టోబర్ 17

తన వాయు పరిధిలోనికి వచ్చిన భారత విమానాలను కూల్చివేయడమో లేక బలవంతంగా దిగేలా చేయడమో జరుగుతుందని భారత ప్రభుత్వానికి పెకింగ్ నేడు హెచ్చరించింది.

విద్యుదాఘాతానికి గురై ఇద్దరి మృతి

నిజాంబాద్, అక్టో 17

ముషీరాబాద్‌లోని అశోక్ నగర్ కాలనీలో విద్యుత్ ప్రవహిస్తున్న ఎలక్ట్రిక్ స్తంభానికి తగిలి నేడు యిద్దరు అనువులు కోల్పోయారు. ఆ తోవన వెళ్ళుతున్న డాక్టర్ పోలీస్ స్టేషన్‌కు ఈ వర్తమానాన్ని అందించాడు. పోలీసులు వచ్చేలోగా ఈ ఇరువురు చనిపోయారు.

నయ్యద్ ఖుంద్‌మిరి ఆతని స్నేహితుడు ఉస్మాన్ ఖాన్ పైకిళ్ళపై వెళ్లుతున్నారు. వీరు అశోక్ నగర్‌కు వచ్చిన తర్వాత తన వెనుకనస్తున్న స్నేహితుని రాకకయి ఖుంద్‌మిర్ ఒక ఎలక్ట్రిక్ స్తంభానికి తన కాలును ఆన్చి పైకిలేమ అవ ప్రయత్నించగా ఎలక్ట్రిక్ షాక్‌కొట్టి పడిపోయాడు. రెండవతను వచ్చి స్నేహితున్ని ముందుకు లాగప్రయత్నించగా అతనికి గూడా ఎలక్ట్రిక్ షాక్ కొట్టి పడిపోయాడు. ఉస్మాన్ ఖాన్ వయస్సు 21 ఏండ్లు, వెండ్లయి పాలగురోజులయినా కాలేదట.

బొంబాయిలో మోటార్ శకటాల ఫ్యాక్టరీ

యు.ఎస్. నుండి యంత్రసామాగ్రి దిగుమతి

వాషింగ్‌టన్, అక్టో 17

బొంబాయిలో మోటారు కార్లు మరియు లారీల తయారుచేసే సంస్థ ప్రీమియర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్ మోటారు శకటాల ఉత్పత్తి ఫ్యాక్టరీ స్థాపనకయి యునైటెడ్ స్టేట్సుమండి రు.842లక్షల విలువ చేసే యంత్రసామగ్రిని తెప్పిస్తున్నది. ఈ యంత్రసామాగ్రిని క్లయిస్లర్ కార్పొరేషన్ ఎగుమతిచేయగలదు.

అదనపు భూమిశిస్తు ఆక్షేపణ వారం

నవంబర్ 7 నుండి జరుపవ నిర్ణయం

విజయవాడ, అక్టో 17

స్వతంత్రపార్టీ అనుబంధసంస్థలగు ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ కార్యాలయం గత ఆదివారం సమావేశమై రాష్ట్ర ప్రభుత్వపు అదనపు భూమిశిస్తు శాసనానికి వ్యతిరేకముగా నవంబర్ 7 వ తేదీ నుండి ఆక్షేపణ వారాన్ని జరుపుటకు నిర్ణయించింది. ఈ ఆక్షేపణవారంలో వచ్చే ఆదివారిలో ఈ శాసనానికి వ్యతిరేకముగా సత్యాగ్రహాన్ని జరుపుటకు సత్యాగ్రహులు పట్టిక సిద్ధం చేయబడుతుంది. ఈ సత్యాగ్రహులు చేయుటకు తర్యాసంచము జిల్లాలోక సభ్యుని చొప్పున నియమించింది.

బృహస్పతి గ్రహంచుట్టూ రేడియేషన్ పొర

లండన్, అక్టోబర్ 17

బృహస్పతి గ్రహంచుట్టూ భూమికి వలెనే రేడియేషన్ పొర ఉన్నదని సోవియట్ రోదసి శాస్త్రజ్ఞులు కనిపెట్టారు.

ప్రకటన

అసాధారణ పరిస్థితులవల్ల

19-10-62 తేదీన సా॥ 8-0 గం॥ జరుగవలసిన:

సోవియట్ చలనచిత్రోత్సవ

ప్రారంభోత్సవం రాత్రి 7-0 గం॥

జరుపబడుచున్నది

ఈ అసౌకర్యమునకు విచారించుచున్నాము:

ఆర్గనైజింగ్ కమిటి.

ఇండో-సోవియట్ మైత్రి సంబంధాలు

పెరుగుదలకు ఫిలింలు దోహదం చేస్తాయని రష్యన్ నిపుణుని అభిప్రాయం

హైద్రాబాద్, అక్టో 17

సోవియట్ రివ్యూలో నిర్మించబడ్డ ఉత్తమ చిత్రాలలో యెంపికచేయబడ్డ కొన్ని చిత్రాలు యీ వెల 19 ఏ తేదీనుంచి ఒక వారం రోజుల పాటు ఇక్కడ ప్రభాత్‌టాకీసులో ప్రదర్శించబడతాయి. రష్యన్ చలన చిత్ర పరిశ్రమ గురించి ముగ్గురు సోవియట్ అధికారులు శ్రీయుతులు డొబ్రొవలస్కీ (ఫిలిం నిపుణుడు) ఎ. ఒ. ఒకోట్, యం. జి. కొటుర్‌బాల్, (కార్యదర్శులు) వివరంగా తెప్పారు. సోవియట్ అధికారులు ముగ్గురు నేడు ఉదయం జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ 2 వ పారి యీరేశంలో సోవియట్ చలన చిత్ర ఉత్సవాలు జరుగలోతున్నవన్నారు. విరుదుకూడ మొట్టమొదటిసారి నిర్వహించబడ్డాయని అని ఆంధ్ర ప్రదేశ్, బెంగాల్, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రములలో విశేష ప్రజాదరణను పొందగలిగాయని వారు తెలిపారు. ఫిలిం ఎక్స్‌ఛేంజి కార్యక్రమంవద్దతిపై భారతదేశంలో సోవియట్ ఫిలిములు ప్రదర్శించబడుతున్నాయని యీ ఏర్పాటువల్ల భారతసోవియట్ రష్యా దేశాలమధ్య సాంస్కృతిక మైత్రి సంబంధాలు పెంపు కావటమే కాక సోవియట్ ఫిలింలకుభారతఫిలిం మార్కెట్‌లో సముచితస్థానం లభించడానికి విశేషకృషి జరుగుతున్నదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత చలనచిత్రాలు భారత పిలినులు సోవియట్ ప్రజల ఆదరాభిమానాలను చూరగొనటము జరిగిందని ఇక్కడి సినీ నటీ నటులలో చాలామంది పేర్లు సోవియట్ పౌరులు స్మరిస్తూ వుంటారని రష్యన్ అధికారులు తెలియచేశారు.

సోవియట్ చిత్రపరిశ్రమ, రష్యాలో మొదటితరగతి పరిశ్రమలు వెలకొల్పుటకై చేసిన సహాయ సహకారాల రష్యన్ చలనచిత్ర పరిశ్రమ వివరించుడు వివరించారు. పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు ఆయన యిచ్చిన జవాబులో రష్యాలో ప్రదర్శించుటకయి బొంబాయి చలనచిత్రసంస్థలు నిర్మించిన భారత చిత్రాలను కొన్నింటినిప్రతిసంవత్సరం ఎంపిక చేయటం జరుగుతోందని పేర్కొంటూ అవి అన్ని హిందీ భాషా చిత్రాలేనని చెప్పారు. తెలుగు, బెంగాలీ, తమిళం మొదలయిన యితర భాషా చిత్రాల నింతవరకు యెంపిక చేయలేదని అయన చెబుతూ రష్యాప్రదర్శించుటకు భారతచలనచిత్రాలను యికముందు యెంపికచేసేసమయంలో వీటినికూడా పరిశీలనలోకి తీసుకోవటం జరుగుతుందని రష్యన్ ఫిలిం నిపుణుడు విలేఖరులకు చెప్పారు. భారతప్రభుత్వముచే మెరిట్ అవార్డు యివ్వబడ్డ చలనచిత్రాలను రష్యాలో ప్రదర్శించుటకు యెంపికచేయాలని విలేఖరులు చేసిన సూచనను రష్యన్ అధికారులు తమ అంగీకారాన్ని తెలిపారు.

అనంతరం ఏబాల్లాడ్ ఆఫ్ ఎ సోల్జర్ అనే రష్యన్ చలనచిత్రం రష్యన్ కళాకారుల నృత్య ప్రదర్శనాలతో కూడిన చిత్రం పత్రికా ప్రతినిధులకు చూపబడ్డాయి.

షాప్స్, ఎస్టాబ్లిష్‌మెంట్స్ సమగ్రచట్టం

వచ్చే శాసనసభలో రూపొందింపబడాలని ప్రాంతీయసంఘాధ్యక్షునికి అభ్యర్థన

హైద్రాబాదు, అక్టో 17

ఆంధ్రప్రదేశ్ దుకాణోద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వాసుదేవ్, మరియు హైద్రాబాద్ గుమాస్తాల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వెంకటేశంగారలు నిన్న ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచార్య గారిని వారి కార్యాలయములో కలసి "గుమాస్తాల కష్ట సుఖాలను వివరించి ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాలలో విడివిడిగా వున్న" షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టాన్ని ఏకంచేసేవిధంగా వచ్చేశాసనసభా సమావేశంలో ప్రవేశపెట్టించడానికి ప్రయత్నించవలసి వదిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ టి. హయగ్రీవాచార్య కార్మిక మంత్రి శ్రీ గురుమూర్తిగారు ఈ బిల్లును అనతికాలంలోనే ప్రవేశపెట్టనున్నారని, ప్రస్తుతం వ్యాయశాఖవారి పరిశీలనార్థం దీనిని పంపారని ఈ బిల్లు శ్రీ గురుమూర్తిగారి హయాంలోనే పరిపూర్ణత పొందుతుందని తాము ఆశిస్తున్నామని ప్రతినిధి వర్గానికి తెలిపారు.

నావంగిలో మూడు హత్యలు

పోలీసులచే 21 మంది అరెస్టు

జహీరాబాదు, అక్టో 17

ఈమధ్య జహీరాబాదు తాలూకా నావంగిలో జరిగిన మూడు హత్యల సందర్భంగా మెదక్ పోలీస్ 20 మందిని అరెస్టు చేశారు.

ఈ ముగ్గురు ఒక భూమి తగాదా సందర్భంగా హత్య చేయబడినారు. భూమినిగూర్చి జరిగిన కొట్లాటలో రెండు పక్షాలు గ్రుంపులుగా దాడాపు 60 మంది పాల్గొన్నారు. లాఠీలు గొడ్డళ్ళతో కొట్టుకున్నారు.

పబ్లిక్ ఎకౌంట్లు సంఘం

న్యూఢిల్లీ, అక్టో 17

శ్రీ మహావీర్ త్యాగి అధ్యక్షత క్రింద పబ్లిక్ ఎకౌంట్లు సంఘం యీ వెల 16, 17 తేదీలలో సమావేశమై కేంద్ర నిర్మాణ, గృహనిర్మాణ, సరఫరా మంత్రిత్వ శాఖకు చెందిన 1960-61వ సంవత్సరపు కేటాయింపుపద్దు (సివిల్) లమా 1962 వ సంవత్సరపు ఆడిట్ నివేదిక (సివిల్)నూ పరిశీలించింది.

పంచదార పరిశ్రమ

హైద్రాబాద్ అక్టోబర్ 17

1962 నవంబర్ మండి ఆరు నెలల వరకు పంచదార పరిశ్రమను ప్రత్యేక యోగ సర్వీసుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

ఫ్రెంచి ప్రభుత్వస్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 17

1962-63వ సంవత్సరంలో ఫ్రాన్సులో ప్రత్యేక శిక్షణ పొందడానికిగాను ఫ్రాన్సుప్రభుత్వం ఇచ్చే స్కాలర్ షిప్పుల నిమిత్తం ఇద్దరుఅభ్యర్థులు ఎంచుకోబడ్డారు.

ఈ ఇద్దరిలో శ్రీ బి.కె. పార్థసారథి (సివిల్ మెటాలర్జీ) కూడా ఉన్నారు.

ఈ స్కాలర్ షిప్పులను కేంద్ర వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్నది.

మార్చిలో సూడాన్ అధ్యక్షుని భారత సందర్శన

ఖార్టూమ్, అక్టోబర్ 17

వచ్చే మార్చి నెలలో సూడాన్ అధ్యక్షులు అబౌద్ భారతదేశాన్ని సందర్శించగలరని భారత విదేశ వ్యవహారాల ఉపమంత్రి దినేశ్‌సింగ్ తెలిపాడు.

చైనా-పాక్ సరిహద్దు సంప్రదింపులు

రావల్పిండి, అక్టోబర్ 17

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగం మరియు చైనా వికియాంగ్ రాష్ట్రం మధ్య సరిహద్దు నిర్ణయానికై జరిగే సంప్రదింపులలో ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాన్ని ప్రతినిధులు గూడా పాల్గొంటారని పాకిస్తాన్ టైమ్స్ తెలుపుతున్నాం.

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ ప్రతినిధులు ఈ సరిహద్దు సంప్రదింపులలో పాల్గొనే పాక్ ప్రతినిధివర్గంలో భాగంగా ఉంటారు.

మాస్కోలో ఆరోగ్య ప్రదర్శన

మాస్కో, అక్టోబర్ 17

ఆరోగ్య ప్రదర్శన ఈ నెల 20 తేదీ నుండి మాస్కోలో ప్రారంభమవుతుంది. ఈ ప్రదర్శనలో 40 దేశాలు పాల్గొంటాయి. ఈ ప్రదర్శనలో 1000 ప్రదర్శనాంశాలు వుంటాయి.

ప్రాంతీయ వాతావరణ శాస్త్ర సమావేశం

బాంకాకులో నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టో 17

విశ్వవాతావరణ శాస్త్రసంస్థ ఆసియా ప్రాంతీయ అసోసియేషన్ మూడవ సమావేశం బాంకాకులో అక్టోబరు 18 నుంచి అక్టోబరు 31 వరకు జరుగుతుంది. యీ సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధి వర్గానికి అడ్జర్వేటరీల డైరెక్టరు జనరల్ శ్రీ వి.ఆర్. కృష్ణారావు నాయకత్వం వహిస్తున్నారు. అబ్జర్వేటరీల డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ వి. రామస్వామి, డాక్టర్ ఆర్. అనంతకృష్ణన్ ప్రతినిధి వర్గంలో సభ్యులు. శ్రీ కృష్ణారావు ప్రాంతీయ అసోసియేషన్‌కు ఉపాధ్యక్షులు కూడా.

యీ ప్రాంతంలోని వాతావరణ శాస్త్ర సర్వేసులకు సంబంధించిన అనేక ముఖ్య విషయాలు యీ సమావేశములో చర్చిస్తారు.

ఉన్ని నరుకుల ఎగుమతి ప్రోత్సాహక పథకం

బొంబాయి, అక్టో 17

నవరించబడిన ఉన్ని నరుకుల ఎగుమతి ప్రోత్సాహక పథకం ప్రకటించబడిందని భారత ప్రభుత్వజవుళి కమిషనరు కార్యాలయం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఉన్ని తివాసీలూ, దుప్పట్లూ మినహా గొర్రెల ఆన్ని రకాల ఉన్ని నరుకులూ యీ పథకం క్రింది కొస్తాయి.

ఈ పథకంలో ప్రధానాంశాలివి: 1. ఎగుమతి వ్యాపారంలేనే ఉత్పత్తిదారులూ, వ్యాపారులూ కూడా ఈ పథకం క్రింద యంత్రాలనూ, రంగు పదార్థాలనూ, రసాయనికాలూ మొదలయిన నరుకులను దిగుమతి చేసుకోవచ్చును. 2. అలా దిగుమతి చేసుకునే నరుకుల విలువను ఎగుమతి అయ్యే ఉన్ని నరుకుల పై విలువలో 85 శాతము నుంచి 100 శాతానికి పెంచారు.

పారిశ్రామిక సహకార సంఘాలు వస్త్రోత్పత్తి పదవిరీత్యా, భారత ప్రభుత్వ సంయుక్త జవుళి కమిషనరూ అయిన శ్రీ ఐ.వి. రావ్ అధ్యక్షత క్రింద ఉన్ని నరుకుల ఎగుమతి ప్రోత్సాహక బృందాన్ని నియమించాలని నిర్ణయించబడిందని కూడా ఆ ప్రకటనలోవుంది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం విస్తరణ

న్యూఢిల్లీ, అక్టో 17

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం చండీగఢ్ (పంజాబుకు) విస్తరింపజేయబడింది. ఇందువల్ల ఈ పథకము క్రింద మరో 750 మంది ఫ్యాక్టరీకార్మికులకు ప్రయోజనం అలుగుతుంది.

భీమా అయిన వ్యక్తులకు వైద్య సౌకర్యంపొందే హక్కు లభించినతేదీ నుంచి 18 నెలలతరువాత ఈ ప్రాంతంలోని ఆ వ్యక్తుల కుటుంబాలకు ఈ పథకం క్రింద వైద్య సౌకర్యాలు అతిస్తాయి.

సెప్టెంబరులో ఎక్స్పోర్టు కంట్రోలు ఉల్లంఘన నేరాలు

న్యూఢిల్లీ, అక్టో 17

1982 సెప్టెంబరులో విదేశీ ద్రవ్య రెగ్యులేషన్ చట్టం ఉల్లంఘనకు సంబంధించిన 88 కేసులకు గురించి వ్యాయ విచారణ జరపడం జరిగింది. కంపెనీల ప్రాప్రయిటర్లు, వాటాభాగస్వాములు, డైరెక్టర్లు మొదలయినవారితో సహా వివిధ వేరస్తులపై మొత్తం రు.70,600 జరిమానా విధించడం జరిగింది. యీ సందర్భంగా విదేశీ ద్రవ్యం కొంతమంది పుచ్చేసి కేంద్ర ప్రభుత్వానికి జమకట్టడం కూడా జరిగింది.

ముదిరాజ సభ దసరా సమ్మేళనము

హైద్రాబాద్, అక్టో 16

శ్రీ సత్యనారాయణస్వామి ముదిరాజ మహాసభ (80)వ వార్షికవిజయదశమి సమ్మేళనము యీనెల 14 న మొజంజాహీ మార్కెటు సమీపములోని మురళీధర్ బాగ్ దేవాలయములో మధ్యాహ్నము నుండి సత్యనారాయణ వ్రతముతో ప్రారంభమైనది. భజన, సంగీత పోటీలు, బంధుమిత్ర సమ్మేళనము జరిగెను. శ్రీ కె.ఎస్. నారాయణ, ఎం.ఎల్.ఎ. అధ్యక్షతన సభ జరిగెను. అందులో హైద్రాబాద్, సికింద్రాబాదు నాక ఇతర గ్రామముల నుండి వచ్చినవారు పాల్గొనిరి. ప్రధాన కార్యదర్శి శ్రీ యం ఎస్. ముదిరాజ్ వార్షిక రిపోర్టు చదివిన తదుపరి శ్రీ కృష్ణస్వామి ముదిరాజ, బిల్ వంత్ రావు మహాశా, సి. వి. ముదిరాజ ఇంజనీర్ చెన్నకేశవులు మొదలగువారి ఉపన్యాసములలో వరకట్నములవల్ల కలుగు కష్టములు మరియు విద్యయందు వెనకబడియుండుట. సామాజిక, ఆర్థిక సమస్యలపై చర్చలు జరిగినవి. శ్రీ ముత్తయ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

శుభకృత్ సం॥ ఆశ్వయుజ బ॥ పంచమి — 8-8 శుక్రవారం ప 1-55 రా ప 10-1 మొ॥ 11-37 వరకు (శాలివాహన శకము: 28-7-1884) 18-10-1982 గురువారము

" శాస్త్రతత్త్వ మెఱుం
గక సంశయాత్ముఁ
డగుచుఁ బరమార్థ
మిట్టిది యనఁగలేని
యట్టి వాఁడే మి
కర్మంబు నాచరించు
వాఁడు నెప్పవె ధర్మ
ప్రవర్తనజ్ఞ."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 అక్టోబర్ 1982

గురువారము

ఆయుర్వేదం

—[o]—

కొలంబో సమీపంలో కీర్తిశేషులయినబండారనాయకే స్మృతి చిహ్నంగా సింహళ ప్రభుత్వం స్థాపించిన ఆయుర్వేద పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించుచు భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ ఆయుర్వేదమును గురించి చెప్పిన మాటలు జాగ్రత్తగా గమనింప దగినవి. ఆయుర్వేదము యొక్క ప్రాశస్త్యాన్ని, ఆయుర్వేదములో జరిగిన అద్భుతమైన అభివృద్ధిని శ్రీ జవహర్లాల్ నెహ్రూ ప్రస్తుతించివారు. అయితే ఆయుర్వేదమును ప్రశంసించుటతో పాటు శ్రీ నెహ్రూ మరికొన్ని విషయాలు గూడ చెప్పినారు; అవి చాలముఖ్యమైనవి. ఆయుర్వేదం గడచిన కొన్ని దశాబ్దులనుండి చైతన్య రహితంగా, స్తబ్ధంగా, నిర్జీవంగా, చలనము లేకుండా, అభివృద్ధి చెందకుండా వెనుకబడి పోవుచున్నదని శ్రీ జవహర్లాల్ అభిప్రాయపడినారు. ఆయుర్వేదంలో కాలానుగుణంగా ముందు చూపుతో మార్పులు వచ్చుట లేవనియు పాతపద్ధతులలో ఆయుర్వేదం స్తంభించి పోవుచున్నదనియు శ్రీ నెహ్రూ విమర్శించినారు. శ్రీ నెహ్రూ అభిప్రాయాలు, విమర్శ సమంజసమైనవి. ఆయుర్వేద వైద్యవిధానంతోసంబంధమున్న వారందరు మన ప్రధాన మంత్రి అభిప్రాయాలను శ్రద్ధతో ఆలోచించ వలసియున్నది.

ఆయుర్వేదమును యిప్పుడున్న పరిస్థితినుండి ఉన్నతస్థితికి తీసుకొని వచ్చుటకు అవసరమైన మార్గాన్ని గూడ ప్రధాన మంత్రి తమ ప్రారంభోపన్యాసములో చూపియున్నారు. నేటి ఆధునిక, శాస్త్రీయ యుగములో ఆయుర్వేదమునకు శాస్త్రీయమైన ప్రాతిపదిక అత్యంత ఆవశ్యకమనియు, శాస్త్రీయ దృక్పథముతో, ఆధునిక శాస్త్రీయ పద్ధతులలో ఆయుర్వేదమును అభివృద్ధి పరచవలెననియు శ్రీ నెహ్రూ స్పష్టపరచినారు. ఇంకను వెనుకటి పద్ధతులలోనే ఆయుర్వేదమును అమలుచేయబూనుట యేవిధముగ చూచినను అభిలషణీయముకాదు. పాత పద్ధతులలో ఆయుర్వేదము ముందుకు పోజాలదు. పాతపద్ధతులలో ప్రజలకు గూడ నమ్మకము సన్నగిల్లుచున్నది. నాటువైద్యుల చేతినుండి ఆయుర్వేదమును రక్షించుటకు శాస్త్రీయమైన దృక్పథముతో, ఒక పథకము ప్రకారము ముందుకు పోవలసియుండును.

సింహళ ప్రభుత్వాన్ని యీ విషయమున అభినందించ వలసియున్నది. శాస్త్రీయమైన ఆధునిక పద్ధతులలో ఆయుర్వేదము నందు పరిశోధనలు జరుపుటకు ఉన్నతమైన సంస్థను నెలకొల్పుటతోపాటు ఆ సంస్థకు అనుబంధముగ ఒక ఆయుర్వేద వైద్యశాలను గూడ సింహళ ప్రభుత్వము స్థాపించనున్నది. సింహళ ప్రజలలో నేటికిని నూటికియెనుబదిమంది ఆయుర్వేద వైద్యవిధానములో విశ్వాసము కలిగియున్నారట. అందువలన సింహళ ప్రభుత్వం యీసంస్థను స్థాపించుట సముచితముగా నున్నది. మిగతా అనేక విషయాలవలెనే ఆయుర్వేదము సైతము భారతదేశములో పుట్టినప్పటికిని భారతదేశములోనే నేడు సరియగు ప్రోత్సాహాన్ని పొందలేక పోతున్నది. ఇందుకు కారణములు యేమయినప్పటికిని యిక ముందైనను మనదేశము ఆయుర్వేదమును ఆధునిక శాస్త్రీయ పద్ధతులలో అభివృద్ధి పరచుటకు తగిన శ్రద్ధను చూపవలసియున్నది. ఆయుర్వేదము చిన్నచూపునకు గురికావలసిన విషయముకాదని శ్రీ జవహర్లాల్ వెలిబుచ్చిన అభిప్రాయాలే ఉద్ఘాటించుచున్నవి.

కస్టమ్స్, కేంద్ర ఎక్సైజు శాఖ సలహా సమితి 75 అంశాల పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబర్ 17

కస్టమ్స్, కేంద్ర ఎక్సైజు శాఖ సలహా సమితి 75 అంశాల చర్చనీయాంశాలని పరిశీలించేందుకు మొన్న యిచట సమావేశమయింది. వాటిలో 40 అంశాలు కస్టమ్స్ శాఖకూ, 35 అంశాలు కేంద్ర ఎక్సైజు శాఖకూ చెందినవి. కొన్ని అంశాలు యీలోగానే సంతృప్తికరంగా పరిష్కరించబడినందువాటితో పాటు అంశాలు చర్చనీయాంశాలని నుంచి ఉపసంహరించబడ్డాయి.

ఎగుమతి సుంకం విధించేందుకు రద్దు పత్రి విలువపట్టే వర్తకపు సుకరం చేయడం, తపాలా బంగీల తనిఖీ విషయంలో పద్ధతిని క్రమబద్ధం చేసి ఇందు పై ఒక ప్రత్యేక సంఘం నియమించటం, కలెక్టర్లకు వర్తే అపీళ్ళ పరిశీలనకు కస్టమ్స్ కేంద్రాలలో ప్రత్యేక విభాగాలను నెలకొల్పుట మొదలగు కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు కస్టమ్స్ శాఖ అంశాలలో కొన్ని ముఖ్యమైనవి.

ఆదాయానికి భద్రతవుంటే, నిర్వహణ పద్ధతి సుకరం చేయుట, నిర్ణీత వేళలు దాటిన తరువాత, పనుకు విడుదల చేయడానికి వసూలుచేసే అదనపు రుసుముకు సంబంధించి యిప్పుడు అమలులోవున్న ఉత్తరువులను సుకరం చేయుట, ప్రజలవద్దనుంచి వచ్చే అభ్యర్థనలూ, ఫిర్యాదులపై త్వరితంగా చర్యతీసుకొనుట మొదలగునవి ఎక్సైజు శాఖ అంశాలలోని కొన్ని ముఖ్యమైన అంశాలు.ఈ సమితి సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రసంగిస్తూ, గత వాలుగు సంవత్సరాలలోనూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల సంఖ్య తగ్గిందని అన్నారు.

ఈ సలహా సమితి యేర్పడినప్పటి నుంచీ, ఆ సమితి చాలా ప్రయోజనకరంగా పనిచేసిందని కేంద్ర ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ వి. ఆర్. భగత్ వివరించారు.

రాష్ట్ర ప్రేడు యూనియన్ కాంగ్రెసు మహాసభలు

వాయిదా

హైద్రాబాద్, అక్టో 17

విజయవాడలో ఈనెల 18 నుంచి 21 వరకు జరుగవలసి ఉన్న రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభలు మరో తేదీకి వాయిదాపడినవి.

విజయవాడలో కలరా వ్యాధిఉధృతముగాఉన్న కారణాన మహాసభలు మరో తేదీకి వాయిదావేయబడినట్లు తెలుస్తున్నది.

భారతదేశం పట్ల సిలోన్ ప్రజలు

స్నేహ సద్భావాలు కలిగియున్నారని సిలోన్‌నుండి తిరిగి రాగానే ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 17

సిలోన్ ప్రభుత్వము, ప్రజలు భారతదేశంపట్ల స్నేహ, సద్భావాలను కలిగియున్నారని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నిన్న యిచట తెలిపారు.

మూడు రోజులపాటు సిలోన్‌మ పర్యటించి శ్రీ నెహ్రూ నిన్న యిచటికి తిరిగి రాగానే విలేఖరులతో మాట్లాడుచు "సిలోన్ వెళ్ళినందుకు నాకు చాల సంతోషం కలిగింది. అచటయున్న మూడురోజులు సరదాగా గడిచాయి. సిలోన్ ప్రభుత్వం, ప్రజలు మనమంటే స్నేహ సద్భావాలు చూపుతారు" అని తెలియజేశారు.

నైవా-భారత సరిహద్దు వివాదాన్ని గూర్చి సిలోన్ నాయకులతో మీరేమైనా చర్చించారా? యని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ నిజానికి ఆ సమస్యపై ప్రత్యేక చర్చ యేమీ జరుగలేదని, మాటల సందర్భంగా దాని ప్రస్తావన వచ్చిందని, సిలోన్ నాయకులు యీ విషయంలో భారతదేశం పట్ల సానుభూతి కలిగియున్నాని చెప్పారు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ నైవా వారంపిన కాజా లేఖ యేదో వారు తెలియదని, యీ విషయం నేనెలా తెలుపగలనని నెహ్రూ చమత్కరించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఢిల్లీ తిరుగానే పాలం విమానాశ్రయంలో మంత్రులు, ఉన్నతాధికారులు స్వాగతం చెప్పారు.

నేపాల్ పై దాడి జరిగితే నైవా సహాయానికి రాగలదని ఉపప్రధాని నైవా విదేశీయాంగ మంత్రి చేసిన ప్రకటనను గూర్చి మీ అభిప్రాయమేమని ఒక విలేఖరి అడుగగా నైవా మంత్రి ప్రకటన పనుచితమైందని నేనెలా చెప్పగలనని నెహ్రూ తిరుగు ప్రశ్న వేశారు. అయినా మనము నేపాల్ పై దాడిచేయుటలేదు. నైవా వారి ప్రకటన అర్థరహితమైందని అయన అన్నారు.

చైనా దురాక్రమణను నిరసిస్తూ తీర్మానం

బ్రిటిష్ గయానా శాసనసభలో ప్రతిపాదించబడనున్న వైనం

జార్జిటౌన్, అక్టో 17

భారత ప్రజలకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నైవా రిపబ్లిక్ పాగిస్తున్న చర్యలను బ్రిటిష్ గయానా ప్రభుత్వం నిరసించాలని అభ్యర్థిస్తూ బ్రిటిష్ గయానా శాసనసభలోని ప్రతిపక్షం "యునైటెడ్ ఫోర్సు" ఒక తీర్మానాన్ని ప్రతిపాదించదలచిందని పార్టీ నాయకుడు రంజాల్ ఫిస్ నిన్నయిచట వెల్లడించాడు.

భారతదేశంపట్ల బ్రిటిష్ గయానా సానుభూతి తెలుపాలని, తీర్మానము ప్రభుత్వం ఐక్యరాజ్యసమితికి, విభిన్నమకు అంపాలని గూడ తీర్మానంలో కోరబడునని ఆయన అన్నారు.

గోల్కొండవద్ద యన్ సి సి శిక్షణ శిబిరం

హైద్రాబాద్, అక్టో 17

ఎంతో కాలముముంచి భారీగావున్న గోల్కొండవద్దగల పోలోమైదానం ఇప్పుడు జూనియర్ డివిజన్ యన్. సి. సి. పాఠశాల విద్యార్థులతో కళకళలాడుతోంది. ఈ యన్. సి. సి. శిక్షణ శిబిరంలో ఆంధ్రకు చెందిన మూడు యూనిట్లు, ఒరిస్సాకు చెందిన ఒక గెస్టు యూనిట్ వున్నాయి. జూనియర్లకు పదిరోజుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడానికి గత శనివారంనాడు 44 మంది ఆఫీసర్లు, 1600 మంది కేడెట్లు ఈ శిబిరానికి వచ్చారు.

ఈ వార్షిక శిక్షణ శిబిరంలో జూనియరు కేడెట్లకు సైనిక, నౌకా, వైమానిక రెగ్యులర్ దళాలలోపలి శిక్షణ ఇస్తారు. ప్రతిరోజు ఉదయము వీరికి వ్యాయామశిక్షణ ఇస్తారు. అల్పాహారము అయినవాక జనరల్ సర్వీస్ శిక్షణ ప్రారంభమవుతుంది. భోజనము అయినతర్వాత కొంత విశ్రాంతిఇచ్చి మళ్ళీ శిక్షణ నివ్వడం ప్రారంభిస్తారు. సాయంత్రం తేనీరు సేవించినతర్వాత ఆటలుంటాయి. రాత్రి భోజనానంతరము ఒకగంటసేపు విశేష కార్యక్రమాలు జరుగుతాయి. ఈ శిబిరానికి యన్. సి. సి. 12 వ -ఆంధ్ర-బెర్డ్ స్క్వాడ్రన్‌కు చెందిన మేజర్ జి. హెచ్. స్కాట్ ఆధిపత్యము వహిస్తున్నారు.

లండన్ సంస్థల సాంకేతిక, వృత్తి విద్యార్హతల గుర్తింపు

న్యూఢిల్లీ, అక్టో 17

కేంద్రప్రభుత్వంకింద ఉన్నతోద్యోగాలలోనూ, సర్వీసులలోనూ అభ్యర్థులను నియమించుటకే నిమిత్తం లండన్‌లోని సివిల్ మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ల సంస్థలు, తమ పాఠ్యాంశాల పథకాలకింద, నిర్వహించిన ఈ క్రింది పరీక్షలను గుర్తించడానికి భారతప్రభుత్వం నిర్ణయించింది.

సివిల్ ఇంజనీర్ల సంస్థ (లండన్): సెక్షన్ ఏ, బి పరీక్షలు, మరియు 1, 2 భాగాలు.

ఎలక్ట్రికల్ ఇంజనీర్ల సంస్థ లండన్: 1945 వ సంవత్సరము వరకు 1, 2 భాగాలు, సెక్షన్ ఏ. బి. లు మరియు. 1, 2, 3 భాగాలు (1954, ఏప్రిల్ నుంచి)

మెకానికల్ ఇంజనీర్ల సంస్థ (లండన్): సెక్షన్ ఏ. బి. 1, 2 భాగాలు, 1 వ విభాగం (సెక్షను ఎ, పరీక్షలతోపాటు నిర్వహించబడిన పరీక్ష సెక్షను బి మరియు సెక్షను ఏ (1వ భాగముతోపాటు నిర్వహించబడిన పరీక్ష, 2 వ విభాగము.

ఖద్దరుధరలు పెంచి రిబేటు యిచ్చుటలేదు

ఖాదీకమిషన్ ప్రధానాధికారి వివరణ

హైద్రాబాద్, అక్టో 17

గాంధీజయంతి సందర్భంలో ఖద్దరు అమ్మకముపై నూటికి అయిదువంతుల చొప్పున అదనముగా ఇస్తున్న రిబేటును, ఖాదీ కమిషను వినియోగదార్లకు వాస్తవంగా రిబేటు ఇచ్చే ఉద్దేశముతోకాక, ధరలు పెంచి తరువాత రిబేటుఇచ్చే ఉద్దేశముతోనే అనుమతిస్తున్నదని కొన్ని పత్రికలలో ఒకవార్త తెలుపడింది. ఇది అసత్యమైన విషయమని ఖాదీ కమిషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఒక వివరణలో తెలుపుతున్నారు. ఆయన ఇంకా ఇలా తెలియజేస్తున్నారు.

ఖద్దరు ధరను ఖాదీ కమిషన్ శాలూకు పర్టిఫికేషను కమిటీ కంట్రోలు చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఖద్దరు ధరలను పెంచించే అధికారం ఎక్కడికీలేదు. కాంట్రాక్టు ఖద్దరు అమ్మకముపై ఇస్తున్న రిబేటును ఖద్దరు వాడకానికి ఇతోధికముగా ప్రాచుర్యము కలుగజేసే ఉద్దేశముతో మాత్రమే అనుమతించడం జరిగింది.

గాంధీజి జన్మదినమైన 1932 అక్టోబరు 2 వ తేదీనుంచి 45 రోజులవరకు ఖద్దరు అమ్మకంపై మామూలు 20 శాతం రిబేటుకు తోడు ఈ 5 శాతం అదనపు రిబేటును ఖాదీ కమిషను అనుమతించింది. అంతేగాని వాలుగు రోజులవరకుకాదు. దసరా, దీపావళి పండుగల సందర్భముగా ఖద్దరుకొనే ప్రజలకు దోహదకారిగా ఈ రిబేటును అనుమతించడమైనది.

ఆదిలాబాదులో వన్యమృగ వారోత్సవం

ఆదిలాబాదు, అక్టో 17

వన్యమృగ వారోత్సవ సందర్భములో యీనెల 12వ స్థానిక ఫారెస్టు ఆఫీసులో జరిగిన సభకు ఆదిలాబాదు జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్. రాఘవశర్మ అధ్యక్షత వహిస్తూ వన్యమృగ వారోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఫారెస్టుకు సంబంధించిన చట్టాలు కఠినంగా అమలుపరచుటకు ప్రజల సహకారము వుండవలసిన అవసరమెంతైనా వున్నదన్నారాయన.

పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ మసూద్ సభలో ప్రసంగిస్తూ అటవీ సంపదను వన్యమృగాలతోసహా పరిరక్షించుటకై అటవీశాఖ సిబ్బంది కర్తవ్యనిర్వహించాలన్నారు. అడవులుకొట్టుటను నిరోధించుటకు వన్యమృగాలను శాపాడుటకు అటవీశాఖలో తగినంతసిబ్బంది వుండటం చాల మంచిదన్న అభిప్రాయాన్ని వెల్లడించారాయన. పైన్సు కాలేజి అధ్యాపకులు శ్రీ నాగారావు కూడ సభలో వుపన్యసించారు.

భారత- ఇటలీ వాణిజ్య ఒడంబడిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 17

భారత- ఇటలీ దేశాల మధ్యనున్న వాణిజ్య ఒడంబడిక జూన్ 30, 1931 నుండి మరో రెండేండ్లకు పొడిగించబడింది. ఒడంబడిక జూన్ 30,1981తో అంతమయినందువ యీ చర్య తీసుకోబడింది.

సాలార్‌జంగ్ మ్యూజియం వారోత్సవాలు

నవంబర్ 1వతేదీనుండి నిర్వహణ

హైద్రాబాద్, అక్టో 17

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావిర్భావోత్సవంతో పాటు నవంబర్ 1వతేదీనుంచి సాలార్‌జంగ్ మ్యూజియం వారోత్సవాలు జరుగుతాయి. ఈ వారోత్సవాల కాలంలో అంటే 1-11-1982 నుంచి 7-11-82 వరకూ మ్యూజియంలో ప్రవేశ రుసుముక్రింద సగం రేట్లను మాత్రమే వసూలు చేస్తారు. పెద్దలు మ్యూజియం చూడడానికి 75 నయాపైసలు చెల్లించాలి.విద్యార్థులు, 12 సంవత్సరాలలోపు వయస్సుగల పిల్లలు కిసాన్ పార్టీలు, యూనిఫారంలోని సైనికులుమాత్రం 87 నయాపైసలు ప్రవేశరుసుము చెల్లించి మ్యూజియం చూడవచ్చు. ఆ వారంలో శుక్రవారం నవంబర్ 2వ తేదీన కూడా మ్యూజియం ఉంటుంది. అయితే ఆరోజు స్త్రీలకు, విద్యార్థినులకు మాత్రమే ప్రవేశముంటుంది.

భారత- చైనా సరిహద్దు రక్షణకుప్రత్యేక సైన్యం

యేర్పాటు చేయాలని ప్రొ॥ రంగా సూచన

లక్నో, అక్టోబర్ 17

భారత సరిహద్దుపై చైనీయులదురాగతాల అరికట్టుటకు ప్రత్యేక హిమాలయ సైన్యాన్ని యేర్పాటు చేయాలని స్వతంత్ర పార్టీ నాయకుడు ప్రొ॥ యన్. జి.రంగా సూచించాడు.

ముంచివేతవాదాన్ని, భక్తాలను, పింఛనులను ఏర్పాటుచేసి ఈప్రత్యేక సైన్యంలోకి నేపాల్, లడఖ్, భూటాన్, నేపాల్ వాసుల నాకర్షించాలని రంగా తెలిపారు.

ప్రొ॥ రంగా నిన్నటిచట ఒక విలేఖరుల సమావేశములో మాట్లాడుచు రక్షణ సైన్యాల వాయకత్వములో గూడ మార్పు తేవాలన్నారు.

మద్యనిషేధ కార్యకర్తల ద్వితీయ సమ్మేళనం

పాల్గొనువారికి రైల్వేకన్సెషన్

హైద్రాబాద్, అక్టో 17

ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ మండలి ప్రధానకార్యదర్శి శ్రీ బి. సి.హెచ్. రంగారెడ్డి ఇట్లు ప్రకటిస్తున్నారు;

అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల ద్వితీయ సమ్మేళనం డిసెంబర్ 15, 16 తేదీలలో హైద్రాబాదు నగరములో జరుపబడుతుంది. అందులో పాల్గొనే ప్రతినిధులకు రైల్వే కన్సెషన్ సౌకర్యములు ఏర్పాటు చేయబడినవి. సమ్మేళనములో పాల్గొనదలచిన ప్రతినిధులు ఒక్కొక్క రూపాయి ప్రతినిధిరుసుము;

శ్రీ రూపారాయణ ప్రధానకార్యదర్శి. అఖిలభారత మద్యనిషేధ మండలి 895, చాందినీ చౌక్- ఢిల్లీ -3 లేదా శ్రీ బి. సి. హెచ్. రంగారెడ్డి ప్రధానకార్యదర్శి ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధమండలి వాంపల్లి రోడ్డు- హైదరాబాదుకు పంపి రైల్వే కన్సెషన్ పొందవచ్చును.

హైద్రాబాద్ హిందీ ప్రచార సభ:

విశారద పరీక్షలు

హైద్రాబాద్, అక్టో 17

హైద్రాబాద్ హిందీ ప్రచారసభ గత ఆగస్టులో నిర్వహించిన హిందీ విశారద పరీక్ష ఫలితాలు దిగువ నీయబడినవి.

మెరిట్ జాబితా

41 కుమారి అరుణ టిట్‌గోపెకర్ వ॥ శంకర్‌రావు టిట్‌గోపెకర్, హైద్రాబాద్ కేంద్రం. 219 మార్కులు ప్రథమ స్థానం. 1699 శ్రీ దిగంబర్ కులకర్ణి వ॥ గోపాల్ కులకర్ణి, సికింద్రాబాద్ కేంద్రం. 196 మార్కులు, ద్వితీయ స్థానం. 40 శ్రీమతి ఉజ్జలాజోషి జి॥ తి॥ ఆర్ వింద్ రావు జోషి, హైద్రాబాద్ కేంద్రం, 190 మార్కులు, తృతీయ స్థానం.

ప్రథమ శ్రేణి

40 41 70 541 1660 1670 1686 1699 1700 1710 1747.

ద్వితీయ శ్రేణి

4 8 11 12 13 15 16 28 29 30 35 36 37 43 44 46 54 58 59 66 69 75 77 88 101 2 3 18 22 29 30 31 35 36 37 40 57 61 64 72 82 205 8 35 49 321 48 61 62 68 76 93 99 403 8 18 26 36 41 42 63 67 71 72 84 86 87 89 91 95 97 503 14 15 18 21 31 36 38 39 60 61 68 70 72 81 99 616 93 717 68 803 9 49 910 30 39 40 72 75 78 80 84 96 1002 3 22 47 52 58 77 1110 36 39 46 51 64 79 83 85 86 87 89 91 92 93 95 98 1215 18 19 25 28 30 31 32 47 85 89 1396 97 99 1400 1 21 73 77 1552 54 65 70 71 73 76 82 83 86 1626 52 59 63 65 69 90 92 93 94 98 1702 6 7 9 13 15 16 18 21 34 39 42 43 45 48 50 52 57 58 60 70 72 75 80 91 94 96 97 98 1810 11 28 29 31 33 51 55 59 61 65 66 67 74 75 91 94 99 1931 32 33 34 94.

తృతీయ శ్రేణి

3 5 6 7 20 25 26 34 39 45 47 48 52 55 57 62 63 65 67 68 71 76 78 79 84 87 90 91 94 97 100 8 12 14 19 20 21 23 24 26 32 33 34 38 39 41 42 44 66 70 83 86 87 89 91 201 4 9 10 12 13 18 20 21 28 36 41 43 44 45 46 53 59 71 78 79 84 87 93 96 300 3 5 6 13 15 17 19 27 54 57 58 66 67 69 74 81 84 85 86 91 98 401 2 4 7 11 12 13 14 16 17 19 22 23 25 27 30 31 32 33 35 39 43 53 57 60 61 62 64 65 66 69 70 73 74 76 78 79 80 81 88 90 92 93 94 99 500 2 4 11 16 17 19 20 25 26 27 32 33 34 37 40 42 43 45 47 48 50 54 55 56 57 58 59 62 64 66 69 71 74 79 83 85 87 92 93 97 600 1 3 6 11 13 14 15 17 19 24 32 36 40 42 43 51 56 72 74 79 80 83 85 87 89 94 95 98 703 6 7 11 12 13 15 18 20 21 28 29 33 35 39 42 48 49 51 56 57 58 59 62 63 66 72 73 74 78 85 87 98 99 800 1 2 4 5 8 11 12 16 19 23 48 50 53 55 59 64 65 68 73 75 77 78 83 84 903 4 6 9 14 21 22 24 25 33 41 71 76 79 82 85 87 88 89 91 92 98 1001 10 16 20 35 49 50 51 53 61 65 70 76 81 82 85 94 98 1101 7 8 11 12 13 14 16 17 18 21 30 31 41 47 52 59 60 71 76 77 82 84 90 96 97 99 1207 11 17 21 24 26 29 34 35 36 41 44 52 55 64 67 69 70 71 72 73 84 86 87 91 94 95 97 1300 13 15 22 26 28 30 32 34 35 36 40 59 62 72 82 85 87 88 90 92 95 98 1402 3 5 8 19 26 33 34 35 38 46 52 58 60 62 63 64 70 71 75 76 79 81 89 1516 18 19 20 23 24 25 32 36 40 43 48 49 51 55 63 64 66 67 72 74 75 81 84 85 87 88 89 92 93 94 97 98 99 1602 3 7 8 9 21 22 28 29 33 34 35 36 37 38 45 46 50 58 62 66 71 73 78 79 82 83 85 87 91 96 97 1704 17 22 23 25 26 27 28 29 30 31 32 33 37 44 46 49 51 5455 61 62 63 73 74 78 84 85 92 93 95 1800 1 2 5 7 8 9 12 13 17 19 22 23 24 25 26 27 30 32 34 35 37 39 40 46 49 52 54 56 57 60 62 63 68 69 72 76 80 83 92 93 95 96 97 98 1903 30 40 69 78 2010.

నేపాల్ భూభాగం ఒకప్పుడు గంగానది వరకు విస్తరించి యుండిందటు

నేపాల్ హోం మంత్రి శ్రీ విశ్వబంధు థాపా వింత ప్రకటన

ఖట్మండు, అక్టోబర్ 17

నేపాల్ భూభాగం ఒకప్పుడు గంగానది వరకు విస్తరించి యుండేదని నేపాల్ హోం, నేషనల్ గైడెన్సు మంత్రి శ్రీ విశ్వబంధు థాపా ప్రకటించినట్లు నిన్న పత్రికలు, రేడియో వెల్లడించాయి.

బీర్‌గంజ్ పౌర సంఘం, మేధావుల సమావేశంలో గత సోమవారం మాట్లాడుచు ఆయన పైవిధంగా ప్రకటించాడట.

భారతదేశం నేపాల్ దేశాన్ని కబళించుటకు ప్రయత్నిస్తున్నదని శ్రీ విశ్వబంధు థాపా ఆరోపించాడు. పెక్కు సంవత్సరాలు సరాయి దేశంలోకి గులాముగా బ్రతికిన భారతదేశం యిపుడు యితర దేశాలను లోబరచుకొనుటకు యత్నించుచున్నదని, తాము చెప్పినట్లు నేపాల్ వినాలని భారత ప్రభుత్వ అభీష్టమని, అలా విన్నంతవరకు అదేమీ చేయలేదని, కాని 1980 డిసెంబర్ 15 న జాతీయ ప్రభుత్వమేర్పడితే వ్యతిరేకించ మొదలుపెట్టిందని ఆయన ఆరోపించాడు.

"నేపాల్ భూభాగం దక్షిణాన గంగానది వరకు విస్తరించియుండేది కాని బ్రిటిష్ పాయాంలో పారవంతమైన యీ భూభాగం లాగుకొనబడింది. ఈ విషయమంతా మనం మరచిపోయాం. గంగానదీ పరిపాలా ప్రాంతాన్ని యిపుడు తిరిగి పొందించుకోవాలని మనము కోరుకోలేదు" అని విశ్వబంధు థాపా చెప్పాడట.

సికింద్రాబాదు బాకారము కల్పవర్తక సంఘము

బాకారము, అక్టో 17

గత ఆదివారము ఉదయము గం॥ 10 సికింద్రాబాదు, లోయిగూడ "శ్రీకృష్ణ విజయ పామిల్లు" ఆవరణలో బాకారము కల్పవర్తక సంఘముపారు, సికింద్రాబాదు కల్పవర్తకులు మరియు లోయిగూడ రావయమామల సంఘముపారి సంయుక్త సమావేశము శ

జేనిషు పద్ధతి పాడి పారిశ్రామిక కేంద్రం

స్థలనిర్ణయంపై యీ నెలాఖరుకు నిపుణుల బృందం పరిశీలన పూర్తి

న్యూఢిల్లీ, అక్టో 17

జేనిష్ పద్ధతిలో పాడి పారిశ్రామిక కేంద్రం స్థాపనకు తగు ప్రాంతాలను నిర్ణయించేందుకు యిప్పుడు భారతదేశంలో పర్యటిస్తున్న జేనిష్ నిపుణుల బృందం యీ నెలాఖరులోగా పశ్చిమ పూర్తి చేస్తుంది. ఈ కేంద్రం స్థాపనకు భారతదేశానికి సహాయం చేయవలసిందని కోరుతూ ఆ బృందం ఆకరు వాత డెన్మార్కు సాంకేతిక సహకార సంస్థానికి నివేదిక సమర్పిస్తుంది.

ముగ్గురు నిపుణులతో కూడిన యీ బృందం భారతదేశానికి 8వ తేదీన వచ్చింది. కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి, శ్రీ ఎ.ఎమ్. థామస్ తోనూ, కేంద్ర, ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ ఉద్యోగులతోనూ పారిశ్రామిక దర్శనం జరిపారు. ఈనిపుణులుకర్నాల్ లోని జాతీయ పాడి పరిశోధనా సంస్థనూ, రాజపూర్ నూ, డెహ్రాడూన్ నూ సందర్శించారు. వారిప్పుడు మైసూరురాష్ట్రంలో బెంగుళూరునూ, యితర ప్రాంతాలనూ, బీహారులో రాంచీని సందర్శిస్తారు. కైరా సహకార పాల పరఫరా సంఘము నిర్వహణనూ, బొంబాయి, మద్రాసు, కలకత్తా నగరాలలో పాల సరఫరా పథకాల నిర్వహణనూ వారు పరిశీలిస్తారు.

కావలెను

గృహ నిర్మాణములో అనుభవముగల మేస్త్రీలు, ఓవర్సీర్లు, సూపర్వైజర్లు పూర్తి వివరములతో "దుర్గా రామ్ ప్రసాద్", జూబ్లీ హిల్స్, హైదరాబాద్-4 వకు దరఖాస్తులు పంపవలయును.

4 వ సంయుక్త వారం

శ్రీ కృష్ణసాయి ఫిలిం వారి:

మాయా మోహిని (తెలుగు)

తా: రాజశ్రీ, హరిణి, లీలావతి, జయశ్రీ, ఉదయకుమార్.

దర్శకత్వం: H. కృష్ణమూర్తి

సంగీతం: రాజన్ & నాగేంద్ర

అశోక్ - హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30 గం:

మనోహర్ - నిజాంబాద్

ఆటలు: 6-15, 9-30.

—పూర్ణ పిక్చర్స్ విడుదల.

కొత్తగూడెం ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి

1965 మార్చిలోగా ప్రారంభం కాగలదని ఆంధ్రా సుగర్స్ ప్రతినిధి వెల్లడి

హైదరాబాద్, అక్టో 17

కొత్తగూడెంలో నెలకొల్పబోయే ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలో 1965 మార్చిలోపల వస్తూత్పత్తి ప్రారంభం కాగలదని ఆంధ్రా సుగర్స్ సంస్థ ప్రతినిధి ఒకరు తెల్లడించారు. ఈ ఫ్యాక్టరీనిర్మాణానికి సంబంధించిన కార్యక్రమము ఇప్పుడు చురుకుగా సాగుతున్నట్లు ఆయన చెప్పారు.

ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ నిర్మించుటకై ఆంధ్రాసుగర్స్ సంస్థ సాంకేతిక ఆర్థిక సహాయముపొందే నిమిత్తం ప్రముఖ అమెరికన్ వాణిజ్య సంస్థతో చేసుకోదలచిన వాణిజ్య ఒప్పందం త్వరలో పూర్తికాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారాయన. ఫ్యాక్టరీకి అవసరమయ్యే విద్యుత్ నీటిసరఫరా సౌకర్యాలు తదితర వస్తువులు సమకూర్చే ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నవని ఆంధ్ర సుగర్స్ ప్రతినిధి వివరించారు.

నవంబర్ 3 నుండి సహకార సప్తాహం

భారీయెత్తున జరుపుటకుద్దేశించబడిందని శ్రీ కొండాలక్ష్మణ్ వెల్లడి

హైదరాబాదు, అక్టో 17

ఈ సంవత్సరం అఖిల భారత సహకార సప్తాహం నవంబర్ 3 నుండి 9 వరకు జరుపబడును. సప్తాహాన్ని భారీయెత్తున జరుపుటకుద్దేశించబడిందని హైదరాబాదు కేంద్ర సహకారసంఘాధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ తెలిపారు.

జిల్లాపరిషత్తు భవన నిర్మాణానికి రూ 4 లక్షలు

ఆదిలాబాదు జిల్లా పరిషత్తు స్థాయీసంఘంచే మంజూరు

ఆదిలాబాదు, అక్టో 17

ఆదిలాబాదు జిల్లా పరిషత్తు భవనం నిర్మించుటకై పరిషత్తుకు చెందిన 5వ స్థాయీసంఘం రూ 4 లక్షలు మొత్తాన్ని మంజూరు చేసింది. జిల్లా పరిషత్తు భవననిర్మాణ వ్యవహారాలను గమనించుటకై ఒక జూనియరు యింజనీరు నియమితులయ్యారు. జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ వద్దనుండే వౌకర్ల దుస్తుల కొరకు చెల్పించిన రూ 8 వందలుఖర్చు మొత్తము మొత్తాన్ని స్థాయీసంఘం అమోదించింది. ఈ క్విలెజేషన్ నిధులక్రింద దర్బార్ హాల్, కమ్యూనిటీహాల్ల నిర్మాణపు పనిని పూర్తిచేయవలసిందని ఉట్నూర్ మరియు ప్రాజెక్టు నిర్వాహకులకు జిల్లా పరిషత్తు 5వ స్థాయీ సంఘం సూచించింది.

8 వ సంయుక్త వారం

సాగర్ సెలెక్టు

హైదరాబాద్ కొలారం

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-00, 9-30.

మరియు లక్ష్మి - వరంగల్

నందీ పిక్చర్స్: నాగార్జున (తెలుగు)

నేటి రాత్రి నేటి రాత్రి

చరణదాసి

తారాగణం: అంజలి, సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, జానకి.

కమల్ టాకీస్

(చాదర్ ఘాట్:) హైదరాబాద్.

రోజూ రెండాటలు: 6-00, 9-30.

బృందావన్ హోటల్ రూఫ్ గార్డెనులో

గొప్ప నాటక ప్రదర్శనం

20-10-62 శనివారం రాత్రి 10-0 గం.

శ్రీరామాంజనేయ యుద్ధం

నటవర్గం: అబ్బూరి వరప్రసాదరావు, షేక్ మీరా, జె. రామమోహన్ రావు చౌదరి, (బి. ఎ.) వై. సోమరాజు, టి. రామకృష్ణశాస్త్రి, వి. హెచ్. మధుసూదన్ రావు, శ్రీమతి సుశీల.

ప్రవేశ రుసుం: రు. 5/—, 3/—.

మొదటి తరగతి (రు. 5/-) నెంబరువారిగా కూర్చుండవలెను. 17-10-62 ఉదయం నుండి: బృందావన్ హోటల్ వద్ద టిక్కెట్లు అమ్మబడును. (ఫోన్ నెం: 5904)

శ్రీ సి.ఎ.ఆదాము

జిల్లా బీడీ వర్కర్సుయూనియన్ అధ్యక్షులుగా ఎన్నిక

మహబూబ్‌నగర్ అక్టో 17

ఆత్మకూరు తాలూకా అమరచింత గ్రామంలో యిటీవల జరిగిన మహబూబ్‌నగర్ జిల్లా బీడీ వర్కర్స్ యూనియన్ సర్వసభ్యసమావేశంలో సంఘ అధ్యక్షులుగా ప్రొఫెసర్ సి.ఎ. ఆదాము ఏకగ్రీవముగా ఎన్నికయినారు. సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యదర్శి పదవులకు శ్రీయుతులు టి. చాలప్ప, కె. ఆశీర్వాదం యెన్నికయినారు. కార్య నిర్వాహకవర్గము కూడా ఏర్పాటు అయింది. ఈ సంఘములో 10 వేలమంది సభ్యులున్నారు.

సింగరేణి కాలరీలలో బొగ్గు ఉత్పత్తి వివరాలు

హైదరాబాద్, అక్టో 17

సింగరేణి కాలరీలలో గత ఆగస్టు నెలలో 2,71,947 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయినది. నిరుడు యిదేకాలములో 2,85,874 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయబడినది. గత ఆగస్టునెల ఆపాంతానికి 19,71,848 మెట్రిక్‌టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయబడినది. గతసంవత్సరపు ఆగస్టు మాసం ముగిసేనాటికి 17,52,088 మెట్రిక్‌టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది.

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ కమీషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్

ఫోన్ నెం 4412

హైదరాబాద్, అక్టో 17

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100కిలో గ్రాములు)		
పాలకుంబలు బియ్యం	54-00	57-50
గుజ్జలు	60-00	61-00
నెం. 19 నెంబర్లు	52-00	56-00
దొడ్డుబియ్యం	47-00	50-00
గర్కులు	49-00	52-00
వానకరాంలు	52-00	58-00
అంగారుతీగెలు	66-00	69-00
గొట్టెబియ్యం	40-00	44-00
24 నెంబర్లు	65-00	67-00
ఎస్. కె. కె. బియ్యం	63-00	65-00
వరంగల్ సాంబర్లు	62-00	66-00
వరంగల్ పాంబర్లు	67-00	78-00
కుసుమబియ్యం	58-00	59-00
పచ్చజొన్నలు	84-00	87-00
చట్టిజొన్నలు	44-00	46-00
తెల్లజొన్నలు	48-00	54-00
పసుపు	177-00	180-00
కందులు పెద్దవి	62-00	65-00
కందులు చిన్నవి	58-00	61-00
మినుములు	68-00	72-00
సెనగలు	49-00	52-00
పెసలు	46-00	48-50
ఉలవలు	81-00	82-00
తెల్లం	55-00	64-00
మిరపకాయలు	260-00	350-00
చింతపండు	82-00	118-00
పుల్లగడ్డ	14-00	20-00
తెల్లగడ్డ	104-00	112-00
తెల్లనువ్వులు	90-00	100-00
ఆముదాలు	58-00	61-00
ధనియాలు	54-00	68-00
కుసుమలు	70-00	78-00
ఇలాతిపల్కు పెద్దది	108-00	106-00
ఇలాతిపల్కు సం: 8	82-00	84-00
బన్‌నిగోధుమలు	66-00	74-00
శర్బతి గోధుమలు	48-00	62-00
పత్తిగింజలు	86-00	87-00
కందిపప్పు పెద్దది	82-00	85-00
కందిపప్పుచిన్నది	78-00	80-00
సెనగపప్పు	57-00	62-00
మినుపపప్పు	98-00	104-00
పెసరపప్పు	62-00	64-00
పల్కుమాసె10కిలోలు	18-44	18-50
కల్నిపిండి	25-75	26-00

బెండి బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య

ఫోన్ నెం. 4890

హైదరాబాద్, అక్టోబర్ 17

బంగారం	122-75
అశోక్ చీప్	122-50
వరసు	95-00
బెండి(1 కిలో)	214-00
డిల్లర	2-22

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

అక్టోబర్ 19 శుక్రవారము

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము (విజయవాడ నుండి రిలే), 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 7-45 పి.ఎస్. రామలింగం: సితార్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8 30 ఎం. వెంకటరావు: వీణ, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 శ్రీ సంపార్ (హిందీ), 1-30 సి.ఎస్. రామలింగం: సితార్, 1-50 తె-వా, 2-00 హైద్రాబాదు బి వలె, 2-10 ఉ-వా, 2-30 హైద్రాబాదు బి వలె, 2-30 ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాటీ శ్రోతలకు, 7-00 తె-వా. 7-15 గాంధీపథ్ (ఉర్దూ). 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 9.00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 తెగేదాన నాటిక రచన, ఉపశ్రీ, 9-45 నాటిక (ఉర్దూ), 10-15 పి.ఎస్. రామలింగం: సితార్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ: 6.30 హైద్రాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

49.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైద్రాబాదు ఎ వలె, 1-00 ఎస్. రామకృష్ణ అయ్యర్, 1-20 హైద్రాబాదు ఎ వలె, 2-00 వాతావరణ సూచన, ఎస్. రామకృష్ణ అయ్యర్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాదు ఎ వలె, 9.00 ఆం-వా, 9-15 నిహారిక: వాద్యచిత్రం సమర్పణ: నిలయవిద్వాంసులు, 9-30 హైద్రాబాదు ఎ వలె, 9.45 ఎం. వెంకటరావు: వీణ. 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని (హైద్రాబాదు నుండి రిలే). 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 గాంధీ మార్గము, 7-30 గాత్రసంగీతము, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హైద్రాబాదు వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వీణ, 1-30 లలితసంగీతం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతకచేరీ (మద్రాసు నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 గాత్రసంగీతము, 9-30 తెగేదాన-నాటిక (హైద్రాబాదు నుండి రిలే). 9-45 వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

క్యూబా ప్రధానికి అల్జీరియా జాతీయ బహుమతి

యిచ్చి గౌరవించ నున్నట్లు అల్జీరియా ప్రధాని ప్రకటన

హవానా, అక్టోబర్ 17

క్యూబా ప్రధాని డా: ఫిడెల్ కాస్ట్రోకు యింతవరకు అల్జీరియా జాతీయ యోధులకెవ్వరికీ యివ్వనట్టి బహుమతినిచ్చి అల్జీరియా గౌరవిస్తుందని అల్జీరియా ప్రధాని అహమద్ బెన్ బెల్లా న్యూయార్కునుండి నిన్న యిచటికి రాగానే ప్రకటించాడు.

ఐక్యరాజ్య సమితి సమావేశంలో పాల్గొన్న తర్వాత బెన్ బెల్లా రెండు రోజుల అధికార పర్యటనకై యిచటికి వచ్చాడు. ఈయన కెన్నెడీతో గూడ కలిశాడు. అల్జీరియా, క్యూబా విప్లవ పోరాటం ఒకేవిధమైందని ఆయన అన్నాడు.

డా: కాస్ట్రో తమ స్వాగతోపన్యాసంలో బెన్ బెల్లా స్వాతంత్ర్య పోరాట నాయకుడని అభివర్ణించాడు. విమానాశ్రయంలో కాస్ట్రో తో పాటు యింకా వేలుపురు బెన్ బెల్లాకు ఘనమైన స్వాగతమిచ్చారు.

నగర పల్లపు ప్రాంతాలలో మురికివాడలు

తిరిగి తలెత్తనివ్వరాదని హైద్రాబాదుమున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రధానిశ్రీ నెహ్రూ సలహా

హైద్రాబాద్, అక్టో 17

ప్రధానిశ్రీ నెహ్రూ హైద్రాబాదు మేయర్ రాణి కుముదినీదేవికి రిలీఫ్ ఫండ్ నిమిత్తం రూ 20 వేలు చెక్కు పంపుతూ వ్రాసినలేఖలో ఆంధ్రప్రదేశ్ రాజధానినగరపు పల్లపుప్రాంతాలలో మురికివాడలు తిరిగితలెత్తకుండా చూడవలసిందని సూచించినట్లుతెలుస్తున్నది. ఇటీవల హైద్రాబాదులో కురిసిన భారీ వర్షాలకారణంగా నష్టపడ్డ పల్లపు ప్రాంతాల మురికివాడల వాసులకు ప్రధాని తమ లేఖలో సానుభూతిని తెలియచేశారు.

ఆయన యింకా తమలేఖలో యీ క్రింది సూచనలను చేశారు. అతివృష్టి కారణంగా వచ్చిన వరదలవల్ల నగరంలోని పల్లపుప్రాంతాలలోని మురికివాడలకు ముప్పు వాటిల్లింది. ఈ మురికిగూడాలు ఆ ప్రాంతాలలో తిరిగి యేర్పడకుండా చర్యతీసుకోగలరని ఆశిస్తున్నాను. వర్షపునీటి ప్రవాహాలవల్ల అవిఇప్పుడు లేకుండా పోయాయి. ఈఅవకాశాన్ని వినియోగించుకొని ఆ ప్రాంతాలలో ప్లాన్ ప్రకారం పక్కాయిండ్లు (భవనాలు) పిల్లల క్రీడాస్థలాలు వెలకొల్పుటకు వీలుగా ఆరు బయలు ప్రదేశాలు మొదలైనవాటిని యేర్పాటుచేయుట మంచిది. అంతస్తులుకలిగిన పెద్ద భవనాలు నిర్మించటానికి వీరు పూనుకుంటే దానివల్లయేర్పడే కొద్ది ఖాళీస్థలం కూడ మురికివాడలు తిరిగి అవతరించటానికి వీలుకల్పిస్తుంది. మురికివాడలు తిరిగియేర్పడకుండా వుండడానికి ఆఖాళీస్థలాలను పిల్లల ఆటస్థలాలుగా వినియోగించటం అవసరం. పల్లపు ప్రాంతాలలో నిర్మించబడే యిండ్లను కేటాయించుటలో నిర్వామలైన అక్కడి మురికివాడల వాసులకు ముందు ప్రాధాన్యమిచ్చి వారికి పునరావాససౌకర్యం కల్పించవలసింది.

హైద్రాబాదుమేయర్, తనరిలీఫ్ ఫండ్‌కు ఉదారంగా విరాళాలు యివ్వవలసిందని చేసిన విజ్ఞప్తిలో ప్రధానిశ్రీ నెహ్రూ ప్రధాని రిలీఫ్ ఫండ్‌నుంచి రూ. 45 వేలు అంట నగరాలలోని వర్షబాధితులకు సహాయం చేయుటకై విరాళంగా యిచ్చినందుకు ఆయనకు కృతజ్ఞత తెలుపుటలో తనతో అంటనగరాల పౌరులు భాగస్వాములు కాగలరన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. అంటనగరాలలో వర్షపు వరదలవల్ల నష్టపడి నిర్వాసులైన వారికి సహాయం చేయుటకై ప్రధాని శ్రీ నెహ్రూ యీనెల 8వ రాష్ట్రముఖ్యమంత్రి పేరిట రు.25 వేలు చెక్కు విరాళంగా పంపారు. సహాయకార్యక్రమాల నిర్వహణకు యింకా మరికొంతమొత్తమును మంజూరుచేయ వలసినదని యీనెల 10న అయినను తాము అభ్యర్థించిన మీదట మరో 20 వేల చెక్కును పంపుతూ నగరంలోని పల్లపుప్రాంతాలందు వున్న మురికివాడలను పూర్తిగా తొలగించి ఆ ప్రదేశాలలో బ్లాకులవారీగా యిండ్లు క్రీడాస్థలాలు నిర్మించి అక్కడి నిర్వాసులకు తదితర మురికిగూడెముల వాసులకు పునరావాసం కల్పించవలసిందని నగరమున్సిపల్ కార్పొరేషన్‌కు సలహాలు యిచ్చినట్లు మేయర్ రాణి కుముదినీదేవి తమ విజ్ఞప్తిలో వివరించారు. ఇంకా దానిలో హైద్రాబాదు పౌరుల తరపున ప్రధాని శ్రీ నెహ్రూకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారామె.

వచ్చేనెల 14న బాలల దినోత్సవం

రాష్ట్ర శిశుసంక్షేమ సంస్థ ఆధ్వర్యాన

హైద్రాబాదు, అక్టోబర్ 17

శిశుసంక్షేమ సంస్థ రాష్ట్రీయ శాఖ ఆధ్వర్యాన వచ్చేనెల 14వ (ప్రధాని శ్రీ నెహ్రూ జన్మదినంనాడు) పిల్లల దినోత్సవం జరుగుతుంది. నెనివాలోని అంతర్జాతీయ శిశుసంక్షేమ సంఘం రూపొందించిన కార్యక్రమం ప్రకారం పిల్లలదినోత్సవం యీ యేడాది నిర్వహించ బడుతుంది. పిల్లల దినోత్సవం సందర్భంలో జరిగే బహిరంగసభలలో అంతర్జాతీయ పసిబిడ్డల సంఘము రూపొందించిన కార్యక్రమం వివరించబడుతుంది. యింకా శిశుప్రదర్శనాలు, ఫవర్ టోకెన్ లు అమ్మకం, సాంస్కృతిక ప్రదర్శనలతోపాటు అంగవైకల్యం కలిగిన బాలలకొరకు ప్రత్యేక కార్యక్రమాలు మొదలయినవి నిర్వహించబడుతాయి.

రాష్ట్ర శిశుసంక్షేమ సంఘ అధ్యక్షులుగా వున్న విద్యామంత్రి శ్రీ వి. వి. జి. రాజు ఈ సందర్భంలో చేసిన ప్రకటనలో రాష్ట్ర శిశుసంక్షేమ సంస్థ నిధికి ఉదారంగా విరాళాలు యివ్వవలసిందని సంఘ కార్యక్రమాల నిర్వహణకు సహకరించవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అత్తాపురం పాఠశాలలో మధ్యాహ్న భోజనవసతి

హైదరాబాదు, అక్టోబర్ 17

అత్తాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో యీనెల 18వ తేదీన మధ్యాహ్న భోజనవసతి శ్రీ కేసరి హనుమాన్ (డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ దక్షిణ సర్కిల్ "ఎ") ప్రారంభోత్సవం జరిపారు.

ఈ కార్యక్రమములో శ్రీ మాధవ రెడ్డి (విద్యాకమిటీ అధ్యక్షులు) శ్రీ యం. రాఘవులు (ఉపాధ్యక్షులు) శ్రీ కె. కిష్టారెడ్డి (లోకాధికారి) మరియు యితరపక్షులు, గ్రామప్రజలు చాలమంది విద్యార్థులు పాల్గొన్నారు.

స్విట్జర్లాండు ప్రభుత్వ స్కాలర్ షిప్పులు

న్యూఢిల్లీ, అక్టో 17

1962-63 సంవత్సరంలో స్విట్జర్లాండులో పోస్టు గ్రాడ్యుయేటు విద్యాధ్యయనం పరిశోధన కొనసాగించేందుకుగాను స్విట్జర్లాండు ప్రభుత్వం ఇచ్చే స్కాలర్ షిప్పుల నిమిత్తం ముగ్గురు అభ్యర్థులు ఎంచుకోబడ్డారు.

ఈ ముగ్గురిలో శ్రీ వి. శ్రీ రాములు (స్ట్రక్చరల్ ఇంజనీరింగ్) కూడా ఉన్నారు.

ఈ స్కాలర్ షిప్పులను కేంద్ర వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్నది.

ఆదిలాబాదుజిల్లాలో జరిగినకృషి

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రంగారావు పల్సికర్ వివరణ

ఆదిలాబాద్, అక్టో 17

ఆదిలాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రంగారావు పల్సికర్ జిల్లా పరిషత్తు రోడ్డు పద్దు క్రింద, రాష్ట్ర ప్రభుత్వం మా జిల్లాలో రోడ్డు రోడ్ల నిర్వహణకు 1959 - 60 లో రూ. 10,85000 లు, 1960 - 61 లో రూ. 5,55,555 - 55 నయా పైసలు, 1961 - 62 లో 66,666 - 66 నయా పైసలు కేటాయించిందని చెప్పారు. రోడ్డు పద్దు క్రింద 1959 - 60 లో రూ. 85,818 - 96 నయా పైసలు వెచ్చించబడ్డాయిని ఆయన పేర్కొన్నారు.

మరుసంవత్సరములో రూ. 47,194 - 85 నయా పయిసలు నిరుడు రూ. 29.120 - 29 నయా పైసలు వ్యయ పరచబడ్డాయని జిల్లా పరిషత్తు అధ్యక్షులు వివరించారు. జిల్లాపరిషత్తులకు సంబంధించిన రోడ్ల నిర్వహణ కార్యక్రమ పంచాయతీ సమితులకు ఒప్పగించబడిందని వీటి నిర్వహణ కొరకు 1960 - 61, 1961 - 62 సంవత్సరాలలో సమితులకు గ్రాంట్లు ఇవ్వబడ్డాయని ఆయన తెలిపారు. గ్రామప్రణాళిక క్రింద రోడ్లు నిర్మించుటకు రూ. 62.500 లు సొమ్ము యీజిల్లాకు మంజూరు అయిందని 1961 - 62 సంవత్సరానికి రూ. 93.020 లు యివ్వబడ్డాయని జిల్లాపరిషత్తు అధ్యక్షులు తెలియచేస్తూ యీ సొమ్మును మాచింగ్ గ్రాంట్లతో పాటు సమితులకు పంపిణీచేయబడిందన్నారు.

విలేజి రోడ్ డెవలప్‌మెంట్ కోసం రేటెస్ స్కీం క్రింద 4 వర్క్సు పూర్తి చేయబడ్డాయని వీటిని పూర్తిచేయుటకు రూ. 51,518 - 20 నయా పయిసలు ఖర్చు కాగలదని అంచనా వేయబడిందని పరిషత్తు అధ్యక్షులు శ్రీ రంగారావు పల్సికర్ తెల్పారు. గ్రామీణ పశ్చాత్తాప క్రింద మొత్తం 12 వర్క్సు పనులు కేటాయించబడ్డాయని 1960 - 61 లో వీటికొరకు రూపాయలు 23,225 - 10 నయా పైసలు ప్రత్యేకించబడ్డాయనిఆయనతెలిపారు.

ఇ. ఎమ్. ఇ. దళాల వార్షిక దినోత్సవం

న్యూఢిల్లీ, అక్టో 17

ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్ల దళాలు మొన్న 19వ వార్షికదినోత్సవం జరుపుకొన్నాయి. ఈ ఉత్సవాలలో ఈ దళాలకు చెందిన అన్ని యూనిట్లు పాల్గొన్నాయి. ఈ వార్షికోత్సవంలో సాంప్రదాయపూర్వకంగా జరిగే కవాతులు, క్రీడలు, పాంథిక సమావేశాలు, అన్ని తరగతులవారికి బహుమానాలు విందుభోజనాలు మొదలయినవన్నీ ఉన్నాయి.

మొన్నరాత్రి జరిగిన కాక్‌టెయిల్ లో ఈసందర్భంగా విందుభోజనంఏర్పాటు చేయబడింది. భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రధాన అతిథిగా ఉన్నారు.

దక్షిణ సైనిక మండలం జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ లెఫ్టినెంటు జనరల్ కె. ఎస్. చౌదరి, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్లు డైరెక్టరు మేజర్ జనరల్ ఎస్.పి. పోహ్రీ ఇ. ఎం. ఇ. దళాలు గతంలో సాగించిన ఘనమైన కృషిని అభినందిస్తూ సందేశాలు పంపారు.

ఇ.ఎం.ఇ. దళాల 19 వార్షికోత్సవం కాంగోలో కూడా జరిగింది. ఇ. ఎం. ఇ. ఆఫీసర్లు రాత్రిపూట ఏర్పాటు చేసిన విందుభోజనానికి సమితికి చెందిన పౌర, సైనిక ఉన్నతోద్యోగులుఆహ్వానించబడ్డారు.

బాలల సమ్మేళనము

విజయవాడ, అక్టోబర్ 17

విజయవాడలో శ్రీ జగదీష్ గురుకులవిద్యాలయంఆధ్వర్యమునెహ్రూగారి జన్మదినోత్సవ సందర్భము నవంబరు 14వ తేదీన బాలల సమ్మేళనముజరిపి విజ్ఞాన వినోద కార్యక్రమములు ప్రదర్శింపజేయుటకు యేర్పాట్లు చురుకుగా సాగుచున్నవి. ఇందుబాలబాలికలందరూ పాల్గొనవచ్చును. ప్రవేశం ఉచితము కాగా ప్రదర్శనలిచ్చినవారికి బహుమతులివ్వబడును. ఇందు పాల్గొన గోరువారు నవంబరు 5వ తేదీలోగా సెక్రటరీజగదీష్ గురుకులవిద్యాలయం గవర్నరుపేట, విజయవాడ-2 కు పూర్తి వివరాలతో తెలుపవలసినదిగా కార్యదర్శి శ్రీ ఎ. జి. కృష్ణమూర్తి ప్రకటిస్తున్నారు.

టెండర్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు ఖిషిర్‌బాగ్, హైదరాబాద్-1. (ఆంధ్రప్రదేశ్)

దిగువ నమోదాపరించిన పనులకు హౌసింగ్ బోర్డులో రిజిష్టరయివున్న I మరియు II వ తరగతి కంటాక్టర్లనుండి దిగువ సంకేతం చేసిన వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు సర్దుపాటు	కంట్రాక్టు అంచనా మొత్తం	సెక్యురిటీ డిపాజిట్ శాతం 2½%	పనిపూర్తి కడువు	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు చెల్లించవలసిన తేదీ	టెండర్ చేయుటకు అర్హత కల్గిన కంట్రాక్టర్ తరగతి
1	2	3	4	5	6	7	8
1.	హైదరాబాద్ యాకుత్‌పురాలో స్లమ్‌క్లియరన్సు పథకం క్రింద 18 సింగిల్ రూమ్ కిరాయి ఇండ్ల నిర్మాణం.	k-2	44,550/-	1,114/-	6 మాసములు	12-24	IIవ తరగతి
2.	హైద్రాబాద్ మల్లేపల్లిలో తక్కువ ఆదాయ వర్గపు గృహనిర్మాణ పథకం క్రింద (2 టైపులు ప్రతిది 8) (రెండంతస్తులని) సింగిల్ బెడ్ రూమ్ ఫ్లాట్స్ 6 భవనముల నిర్మాణం.	k-2	2,08,700/-	5,098/-	,,	16-22	Iవ తరగతి
3.	వరంగల్ ప్రాంతీయ వైద్య కళాశాలవద్ద (రెండంతస్తులని) డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్స్ 2 బ్లాకుల నిర్మాణం.	k-2	99,800/-	2,495/-	,,	15-80	IIవ తరగతి

(1) టెండర్లు హైదరాబాద్ హౌసింగ్ బోర్డు కార్యాలయంలో దిగువ సంకేతం చేసిన వారిచే 20-11-1962 సా: 3-0 గం. వరకు తీసుకోబడును. మరియు టెండర్లు అదే రోజు సా: 3-30 గం. తెరువబడును.

(2) క్వాంటిటీలు, స్పెసిఫికేషన్ షెడ్యూళ్ళతో టెండరు ఫారములను దరఖాస్తుతో పైన పేర్కొనబడిన పట్టికలోని 7వ కాలంలో ప్రతిపనికి ఎదురుగా చూపబడిన టెండరు ఫారం ఖరీదు చెల్లించిన 12-11-1962 నుండి 16-11-1962 వరకు ఆఫీసు పనిరోజులలో అమ్మబడును. కంట్రాక్టు డాక్యుమెంట్లను పైన పేర్కొనబడిన గడువులో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు యొక్క హౌసింగ్ ఇంజనీర్ కార్యాలయములో చూడవచ్చును.

(3) టెండర్ డాక్యుమెంట్ల అమ్మకమునకు దరఖాస్తులు 16-11-1962 తరువాత అంగీకరించబడవు.

(4) పనులన్నియు గుర్తించబడిన తేదీనుండి పై జాబితాలోని 6వ కాలంలో పేర్కొనబడిన గడువులోగా పూర్తి చేయవలెను.

(5) ఇన్‌కంటాక్స్ సర్టిఫికెట్లు పంపించిన కంట్రాక్టర్లు మాత్రమే పనులకు టెండర్లు పంపుటకు అర్హులు.

(6) పనులు మద్రాసు డిటెయిల్డ్ స్టాండర్డు స్పెసిఫికేషనుల ప్రకారం న

సెంట్రల్ రైల్వే

టెండర్

సికింద్రాబాద్ డివిజనులో బాసర్ మరియు రైపాబాట్ పబ్లిసిటీల మధ్యన 8 సంవత్సరములు గుడ్స్, పార్సిళ్ళు తీసుకొనిపోవుట నిర్వహించు వరకి. చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే విక్టోరియా టెర్మినస్, బొంబాయి 21-11-1962 సా॥ 15-0 గం॥ అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు పరిశీలించుటకు తగిన నిబంధనలతో నవీన గల టెండరు ఫారం మరియు గెలుపొందిన టెండరుదారుచే ప్రవేశమునకు గల అగ్రిమెంటుఫారంలు సికింద్రాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) కార్యాలయములో 9-11-1962 సాయంత్రం 15-0 గం॥ వరకు సెట్టుకరు. 2/- చెల్లించిన దొరుకును. అట్టిపైకం వాపసు యివ్వబడదు.

పార్సిల్స్, గుడ్స్ తీసుకొనిపోవు రేట్లు షెడ్యూలు ఎలా చూపబడినప్రకారం భాయపరచిన విధముగా తప్పనిసరి పేర్కొనవలెను. టెండరుతెంట ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్ తప్పక పంపవలెను. లేనియెడల టెండర్లు పరిశీలించబడవు.

టెండర్లు కవరులోవుంచి సీలు వేసి పైన "బాసర్ సెక్షన్ కొరకు వస్తువులను రైపాబాట్ పబ్లిసిటీకి చేరవేయు పనికి టెండరు" మరియు చీఫ్ కమర్షియల్, సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే వి. టి. బొంబాయి అడ్రసుకు రిజిష్టరు పోస్టు తిరుగు రసీదు ద్వారా 21-11-1962 సా॥ 15-0 గం॥ వరకు అందునట్లు పంపవలెను.

టెండర్లు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, వి. టి. బొంబాయి కార్యాలయములో 22-11-62 సా॥ 15-30 గం॥ హాజరగు టెండరుదార్లు లేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

రైపా, బాసర్‌ల మధ్యన బాట్ పబ్లిసిటీ విభాగం ట్రాఫిక్ పైన రాష్ట్రప్రభుత్వంచే విధించబడు నిర్ణీతపన్నులు బాట్ పబ్లిసిటీ ద్వారా వేరుగా రాష్ట్రప్రభుత్వమునకు చెల్లించవలెను. రాష్ట్రప్రభుత్వము చేపనులుచేయుటకు శేక చెల్లించు వాటితో రైల్వే పాలక వర్గమునకు ఏ విధముగా సంబంధం వుండదు. అట్టి పన్నులు చేసినందువల్ల బాట్ పబ్లిసిటీ చార్జీలలో హెచ్చింపు వుండదు.

స్వాతంత్ర్యమంటే విచ్చలవిడిప్రవర్తనకాదు

పత్రికా రచయితలకు గవర్నర్ శ్రీ నగేశ్ ప్రశంసలు

హైదరాబాద్, అక్టోబర్ 17

స్వాతంత్ర్యమంటే విచ్చలవిడి ప్రవర్తనకాదు. ఉన్నత క్రమశిక్షణాయుత ప్రవర్తనయే. మన దేశములో పత్రికా రచయితలు క్రమశిక్షణగల్గిన కార్యకర్తలయినందుకు తాము సంతసిస్తున్నామని రాష్ట్రగవర్నర్ జనరల్ శ్రీ నగేశ్ గతరాత్రి నిజాంక్లబ్‌లో ప్రసంగించారు.

వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షులు మరియు ఫెడరల్ ఎగ్జిక్యూటివు సభ్యులకు స్థానిక పత్రికా సంపాదకులు ఇచ్చిన విందులో గవర్నర్ పాల్గొన్నారు. తొలుత నియాన్ పత్రికా సంపాదకులు అబిదలీఖాన్ హైద్రాబాదువార్తాపత్రికల చరిత్రను సంక్షిప్తముగా వివరించారు. ఇక్కడి పత్రికల యజమానులు సంపాదకులు ఒకరేనని వీరు మరియు ఆపత్రికలలో పనిచేసే పత్రికారచయితల సంఖ్య

భారతదేశంలోని అమెరికా రాయబారి గాల్‌బ్రెయిత్ యీనెల 10వ తేదీన నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. గాల్‌బ్రెయిత్, చీఫ్ ఇంజనీర్ జాఫర్ అలీ (ఎడమ), మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి (ఎడమ నుండి మూడవ వ్యక్తి)తో కూడి డాం నిర్మాణాన్ని వీక్షిస్తున్న దృశ్యం (మొదటి చిత్రం): ప్రాజెక్టు ప్రాంతంలోని సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని గూడ గాల్‌బ్రెయిత్ సందర్శించారు (రెండవ చిత్రం).

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

18.65 లక్షలనుండి ఉద్యోగులకు, 4.63 లక్షల మంది కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 17

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకంసౌకర్యాలు 1961-62లో 60,000 మందికిపైగా ఉద్యోగులకు విస్తరింప చేయబడ్డాయనీ, వారితో కలిపి ఇప్పటికి మొత్తం 18.65 లక్షలమంది ఉద్యోగులకు ఆ పథకం సౌకర్యాలు కల్పించబడ్డాయని ఉద్యోగుల ప్రభుత్వ భీమా కార్పొరేషన్ 1961-62 వార్షిక నివేదికలో తెలియచేయబడింది. కేంద్ర ప్లానింగు, కార్మిక, ఉద్యోగ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతన ఆ కార్పొరేషను సభ్యులు సమావేశమై ఆ నివేదికను ఆమోదించారు. కేంద్ర ప్లానింగ్, కార్మిక వ్యవహారాల ఉపమంత్రి శ్రీ వి. ఆర్. పట్టాభి రామన్ పార్లమెంటు సభ్యులు కార్మికులు, యజమానులు, వైద్య ప్రతినిధులూ, రాష్ట్ర ప్రభుత్వాలప్రతినిధులూ ఈ సమావేశానికి హాజరైనారు.

ఆ నివేదికలో ఇంకా ఇలా ఉన్నది. ఈ పథకం క్రింద వైద్యరక్షణ కల్పించిన కుటుంబాల సభ్యులసంఖ్య 48.63 లక్షలకు పెరిగింది. ఈ పథకం వివిధ రాష్ట్రాలలోని 182 కేంద్రాలలో అమలు జరుగుతున్నది. 15 ప్రాంతీయ కార్యాలయాలు, 250 స్థానిక కార్యాలయాలు ఈ పథకాన్ని నిర్వహిస్తున్నాయి.

ఈ పథకం అహమ్మదాబాదులో 1960 ఆగస్టునాటికి అమలుపరచాలని నిర్ణయించారు. ఈ పథకంక్రింద సౌకర్యాలు పనుకూర్చడానికి ఆస్పత్రులు డిస్పెన్సరీలు నిర్మించాలన్నారు.

కేరళలో 14 లక్షల రూపాయల ఖర్చుతో 100 పడకలుగల ఆస్పత్రి నిర్మాణానికీ, ఫరీదాబాదులో ప్రభుత్వ భీమా పథకంక్రింద డిస్పెన్సరీలు, ఆస్పత్రి నిర్మాణానికి మంజూరు లభించింది. మహారాష్ట్రలోని అంధేరీలో 500పడకలుగల ఉభయఆస్పత్రి నిర్మించడానికి నిర్ణయించారు.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం క్రింద ప్రయోజనాలు కలిగించే వారికి ప్రత్యేకంగా బొంబాయి, బెంగుళూరు కాన్పూరు, మద్రాసులలో వాలుగల ఆస్పత్రులు ప్రారంభం, ఈసంవత్సరంలోని ముఖ్య సంఘటన. వాటన్నింటిలో మొత్తం 710 పడకలున్నాయి. ఉభయ రోగులకు 47 పడకలున్నాయి.

ఈ పథకంక్రింద వివిధ ఆస్పత్రులలో, వార్డులలో ఏర్పాటు చేసిన పడకల సంఖ్య ఈ సంవత్సరములో 8881 కి పెరిగింది. 1954-55లో వాటి సంఖ్య 570. ఈ పథకం క్రింద 890 మంది వైద్యులు పూర్తికాలం పనిచేస్తున్నారు. పూర్తికాలం పనిచేసే 8 మంది వైద్యప్రవీణులు, తీరిక సమయంలో పనిచేసే 828 మంది వైద్యులున్నారు.

ప్రస్తుతం పనిచేస్తున్న పైవాలుగు ఆస్పత్రులుగాక హైద్రాబాదు, బొంబాయి, ఒరిస్సాలలో ఒక్కొక్కటి, పశ్చిమ బెంగాలులో రెండు, ఇండోర్‌లో రెండూ మొత్తము 7 ఆస్పత్రుల నిర్మాణంలో వున్నాయి.

వివిధరాష్ట్రాలలో దాదాపు రూ.6 కోట్ల వ్యయముతో 14 ఆసుపత్రులను నిర్మించేందుకు సమీక్షాకాలంలో ఆమోదము లభించింది. వివిధ రాష్ట్రాలలో రూ. 40.42లక్షల వ్యయంతో 15డిస్పెన్సరీలనూ, 4 అనుబంధవిభాగాలనూ నిర్మించేందుకూ అయ్యే ఖర్చును భరించడానికి యీ కార్పొరేషను సమీక్షాకాలంలో అంగీకరించింది.

వైద్యసౌకర్యాల విస్తరణ

మహారాష్ట్రలోబొంబాయిప్రాంతంలో యీ పథకంక్రింద భీమా చేసుకున్న 6.89లక్షల మంది పనివారల కుటుంబ సభ్యులకు కూడా వైద్య సౌకర్యాలను యీ కార్పొరేషను సమీక్షాకాలం విస్తృతపరిచింది. ఇందువల్ల అదనముగా లాభము పొందేవారు 19.84 లక్షల మంది.

ఢిల్లీప్రాంతంలో యీ పథకంక్రింద భీమాచేసుకున్న 70వేల మంది ఫ్యాక్టరీ కార్మికులకూ, వారి కుటుంబాలకూ వైద్యసౌకర్యం కల్పించే బాధ్యతను యీ కార్పొరేషను సమీక్షాకాలంలో స్వీకరించింది.

భీమాచేసుకొన్న వ్యక్తులకు ఇప్పటికే అందుబాటులో ఉన్న సౌకర్యాలను అందుకు ముఖ్యంగా వైద్య సహాయానికి సంబంధించిన ప్రయోజనాలను విస్తరింప చేయడానికి ఇకమీదట ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నివేదికలో పేర్కొనబడింది. వైద్య సహాయము-ప్రధానముగా బయట ఉండి వైద్యచికిత్స పొందేవారికి సహాయం చేయడానికిగాను ప్రారంభించిన ఈ పథకం గత కొద్ది సంవత్సరాలలో బాగా అభివృద్ధి చెంది ఇప్పుడు సర్వసమగ్రంగా తయారయింది. చాలా మేరకుఆసుపత్రి సౌకర్యాలు, ఇందు నిమిత్తం ప్రత్యేకంగాఆసుపత్రులు నిర్మించడము, ఇంతకుముందే ప్రారంభించిన ఆసుపత్రుల నిర్మాణం పూర్తిచేయడం వంటి కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించారు.

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమాన్ని ప్రస్తావించి దేశమందలి అన్ని రాష్ట్రాలు, అన్ని ప్రాంతాలు ఉద్యమాన్ని విజయవంతమొనర్చుటకు తోడ్పడాలని, లేకున్న దుష్ఫలితాలు తప్పవని ఆమె హెచ్చరించింది. ట్రకోమా, గోయిట్రే వ్యాధులుగూడ మలేరియా వంటివే కనుక శివ పరిజ్ఞాలితాంతానికి యీ మూడు నిర్మూలమయ్యేటట్లు ఉద్యమం సాగాలని ఆమె కోరింది

ఉభయవిషయంలో దేశం సాధించిన పురోగతిని ప్రస్తావించి డా॥ మిసిలరి కెమోథిరపీవల్ల త్వరలో రోగాన్ని చాలావరకు నిర్మూలించవచ్చని డా॥ వయ్యర్ తెల్పింది.

కలరా మనదేశంలో చాలా ఉంది కనుక కలరా, నీటినుండి వచ్చు ఇతర జాడ్యాల నిర్మూలనకు మంచినీటి సరఫరా. పారిశుద్ధ్య పథకాలకు ప్రాముఖ్యము నీయాలని ఆమె కోరింది.

కుటుంబ నియంత్రణను ప్రస్తావించి కుటుంబ నియంత్రణ కేంద్రాలే గాక ప్రతి వైద్య సర్వీసు యీ విషయమై శ్రద్ధ వహించాలని ఆమె అభ్యర్థించింది. ఈ విషయములో పోస్టుగ్రాడ్యుయేట్ వైద్యవిద్య నేర్పాటు చేయుటనుగూర్చి చర్చించుటకు వచ్చేమాసం వైద్య కళాశాలల ప్రిన్సిపాల్స్ సమావేశాన్ని యేర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపింది.

—...

నవంబర్ 10నుండి చేతివృత్తుల వారోత్సవం

హైద్రాబాదు, అక్టో 17

అఖిలభారత చేతివృత్తుల బోర్డు ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీ నుండి 17 వరకు 8వ అఖిలభారత చేతివృత్తుల వారం ఆంధ్రప్రదేశ్‌లో జరుపబడుతుంది. ఈ సందర్భంగా చేతివృత్తులకు సంబంధించిన వివిధ పోటీలు జరుగుతవి. చేతివృత్తుల ఉత్పత్తుల అమ్మకంపై పదిశాతం రిబేటు ఇవ్వబడు ఇవ్వబడుతుంది. నవంబర్ 10 నాడు ప్రభుత్వ చేతివృత్తుల ఎంపోరియంలో ఈ వారోత్సవానికి పరిశ్రమలమంత్రి డా॥ జక్కిన్నపరపయ్య ప్రారంభోత్సవం చేస్తారు.

విజయవాడలో కలరా మరణాలు

విజయవాడ, అక్టోబర్ 17

నేటి మధ్యాహ్నం మూడుగంటల వరకు విజయవాడప్రభుత్వ ఆస్పత్రిలో కలరా వ్యాధి సోకినవారు ముగ్గురు చేర్చుకోబడగా ఒకరు చనిపోయారు. నిన్న ఈవ్యాధి గ్రస్తులు పదకొండు మంది చేర్చుకోబడినారు, నలుగురు చనిపోయారు.

—....

ఆదిమవాసులు, హరిజనుల సంక్షేమ బోర్డులు

నవంబరు 24, 25 లలో సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 17

ఆదిమవాసుల కేంద్ర సంక్షేమ బోర్డు ఈ సంవత్సరం నవంబరు 24న హరిజన కేంద్ర సంక్షేమబోర్డు నవంబరు 25న న్యూఢిల్లీలో కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అధ్యక్షతను సమావేశమవుతాయి. వెనకబడ్డతరగతుల సంక్షేమ వ్యవహారాలనుచూచే రాష్ట్రమంత్రుల సమావేశం చేసిన సిఫార్సులు కూడా చర్చనీయాంశాలలో వున్నాయి. ఈ బోర్డులు రెండేళ్ళకొకసారి పునర్నిర్మించబడతాయి. ఈ బోర్డులు భారత ప్రభుత్వానికి సలహా యివ్వడముతో పాటు ఆదిమవాసుల, హరిజనుల సంక్షేమ పథకాల అమలును సమీక్షించి వారి పరిస్థితిని మెరుగుపరచడానికి అవసరమైన సూచనలు చేస్తాయి.

—

నిజామాబాదులో ఒకనికి కత్తిపోట్లు

పోలీసులచే ముగ్గురి అరెస్టు

నిజామాబాద్, అక్టో 17

శుక్రవారంనాడు గాజులపేటలోని మీనాటీహౌస్‌లో చరణ్ సింగ్ సారాయిని అక్రమంగా అమ్ముచుండగా పోలీసులకు కబురుచేయడంవల్ల అతని అరెస్టుచేశారు. నిన్నరాత్రి మళ్ళీ ఈ టీ హౌస్‌లో సారాయి అమ్ముతుండగా సారాయి గుత్తేదారు కొమరయ్య ముస్తాబర్ సుమాస్తా వీరేందర్ మరో నల్గురు వెళ్ళగా హోటల్ నుండి ఐదుగురు పిక్కులు పీరిపైబడి వీరేందర్‌ను జోగిందర్ సింగ్ అమవాతను కత్తితో పొడిచి పారిపోయాడు. పోలీసులు ఈ సందర్భంగా ముగ్గురిని అరెస్టు చేశారు.

—...

నేఫా ప్రాంతంలో చైనా దురాక్రమణదారుల తరిమివేయాలి

న్యూఢిల్లీ, అక్టో 17

నేఫా ప్రాంతములో చైనీయులు ముందుకు చొచ్చుకొనివస్తుండటాన్ని అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు సెక్రటేరియట్ ఖండించింది. భారత ప్రభుత్వం దురాక్రమణదారుల తక్షణమే భారత భూభాగము నుండి వెనక్కు వెళ్ళివేయాలని కోరింది. —

బాయిలర్ ఆపరేషన్ ఇంజనీర్ పరీక్ష

హైద్రాబాద్, అక్టోబర్ 17

హైద్రాబాదులో 1962 సెప్టెంబరు 12,13,14 తేదీలలో జరిగిన "బాయిలర్ ఆపరేషన్ ఇంజనీర్" పరీక్షలో యీ క్రింది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

1. శ్రీ వంగా సుదర్శన్ బాయుడు విశాఖపట్నం 2 శ్రీ సి. ఆర్. పార్థసారథి, విశాఖపట్నం 3. శ్రీ అట్లూరి వెంకటవాచాయణరావు, చల్లపల్లి 4. శ్రీ అగస్త్యరాజు రామవరాం, మచిలీపట్నం 5. శ్రీ వెలగపూడి సీతారామయ్య, ఉయ్యూరు 6. శ్రీ శివవరమేశ్వరప్ప, బళ్ళారి (మైసూరు రాష్ట్రం) 7. శ్రీ కొంటి రామేశ్వరరావు, కొత్తగూడెం.

—...

సాంకేతిక పరీక్షలు

హైద్రాబాద్, అక్టోబర్ 17

ఇంజన్ డ్రైవర్లు, వాటర్ వర్క్సు పైప్‌లైన్ ఫిట్టర్లు మొదలైన వారికై 1962 వ సంవత్సరంలో జరిగే ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు 1962 అక్టోబరు 23 వ తేదీనుంచి ధవళేశ్వరంలోని పబ్లిక్ వర్క్సుపాములో జరుగుతాయి.

—...

రాకపోకలు

రెవెన్యూ శాఖా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అక్టోబర్ 25 వ తేదీ ఉ. 5 గంటలకు ఖమ్మం జైలు దేరివెళ్ళి అదేరాత్రికి హైద్రాబాదుకు తిరిగి వస్తారు. (ఇదివరకు ప్రకటించిన అక్టోబరు 23,24 తేదీలలో మంత్రిగారి ఖమ్మం పర్యటన రద్దయింది.)

ప్రజారోగ్య-పంచాయతీ రాజ్య శాఖల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి 18 వ తేదీ ఉ. 10-30 గంటలకు ఇబ్రహీంపట్నానికివెళ్ళి అదేరోజు మధ్యాహ్నం 1-45 గంటలకు హైద్రాబాదుకు వస్తారు.

వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎ. జలరామిరెడ్డి అక్టోబర్ 19 వ తేదీ సాయంత్రం 6.45 గంటలకు శాలవాస్తికి బయలుదేరివెళ్లి 28 వ తేదీ ఉదయం 5-40 లకు హైద్రాబాదుకు వస్తారు.

2 వ వారం

అంజలీ పిక్చర్స్

స్వర్ణమంజరి

తా: ఎన్. టి. రామారావు, అంజలీదేవి.

రహత్ మహల్

ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30.

—ఫిమ్రియా విడుదల.

తప్పక చూడండి!

పద్మశ్రీ వారి

సిరిసంపదలు

దర్శకుడు: పి. పుల్లయ్య బి.ఏ.

నిర్మాత. పి. వెంకటేశ్వర్లు. బి.ఏ

ఐసంత్ హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

—ఈస్టిండియా విడుదల.

రేపు మధ్యాహ్నం 12-30 గం॥

బ్రహ్మాండమైన విడుదల

హాస్యనట చక్రవర్తి జానీవాకర్ నటన మిమ్ములతన్మయులజేయును.

నీలి ఆంఖే

లిబర్టీ (బషీర్‌బాగ్, (హైద్రాబాద్) ప్రకాశ్ (మంగల్ హాట్, (హైద్రాబాద్.)

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6.30, 9-30

ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

—శ్రీ బాలాజీ పిక్చర్ రిలీజ్.

Edited printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publication Ltd at Golkonda Printing press (A. p)

ఆర్గనైజింగ్ కమిటీ

మరియు

సికింద్రాబాద్ విజయ డిస్ట్రిబ్యూటర్స్

సమర్పించు:

సోవియట్ చలనచిత్రోత్సవం

హైద్రాబాద్.

ప్రభాత్ టాకీస్‌లో

రేపు రాత్రి: 7-0 గం॥

ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ డాక్టర్ డి. ఎస్. రెడ్డిచే ప్రారంభోత్సవం జరుపబడును

మ్యాట్నీ ఆట లేదు ప్రేక్షకులకు రాత్రి 9-30 ఆట మాత్రమే

రేపటి నుండి 1-11-62 వరకు

-: కార్యక్రమం :-

అక్టోబర్ 19, 20	1. ది సైక్లయిట్ ప్యూర్	కలర్
	2. మైటీ వింగ్స్	,,
	3. వాక్-ఎ-డూడిల్-డు	,,
అక్టోబర్ 21, 22	1. భవజేల్	—
	2. మైటీ వింగ్స్	కలర్
	3. ది డ్రాగన్	,,
అక్టోబర్ 23, 24	1. ఆపరేషన్ టైగర్స్	కలర్
	2. ఎగైన్ టు ది స్టార్స్	,,
అక్టోబర్ 25	1. అండ్ క్వయిట్ ఫ్లోస్ ది డాన్ పార్టు 1.	కలర్
	2. ఆన్ ఐస్ & ఆన్ వాటర్	,,
అక్టోబర్ 26	1. అండ్ క్వయిట్ ఫ్లోస్ ది డాన్ పార్టు 2.	కలర్
	2. ఆన్ ఐస్ అండ్ ఆన్ వాటర్	
అక్టోబర్ 27, 28	1. మమేలూకీ	కలర్
	2. ఎగైన్ టు స్టార్స్	,,
అక్టోబర్ 29, 30, 31 నవంబర్ 1	1. బాటిల్ ఆఫ్ సోల్జర్	—
	2. ఎగైన్ టు స్టార్స్	కలర్
	3. రాయల్ హోర్స్	,,

అన్ని ఫిలిములు ఇంగ్లీషులోనే

ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

రేపు మధ్యాహ్నం 3-30 గంటలకు తిరిగి విడుదల

రాజశ్రీ ప్రొడక్షన్స్ వారి సాంఘికచిత్రం

శభాష్ రాజా

తారలు: నాగేశ్వరరావు, రాజసులోచన, శాంతారావు, దేవిక, రేలంగి, గిరిజ వగైరా.

అలంకార్- సికింద్రాబాదు

ఆటల వేళలు: 3-00, 6-15, 9-30.

16 వ సంయుక్త వారం!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్:

కులగోత్రాలు

నిర్మాత: ఎ. వి. సుబ్బారావు

దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ.

దీపక్ మహల్ హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

నవయుగ.

విజయవంతమైన 18 వ వారము!

నూతన కళా వస్తువును చూడండి.

ఫిల్మాలయా సమర్పించు: ఎస్. ముఖర్జీస్:

ఏక్ ముసాఫిర్ ఏక్ హసీన

నౌరంగ్- హైద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

3వ వారం: రాజరాజేశ్వరి- వరంగల్.

3వ వారం: హబీబ్- బాంబేడ్

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,

గోలకొండ పత్రిక.